teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 147 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఇంటర్ విద్య పటిష్టతకు కొత్త విద్యా విధానానికి శ్రీకారం

### సిలబస్‌ను పూర్తిగా మార్పుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్ విద్యను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కొత్త విద్యా విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. రాబోయే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ సిలబస్‌ను పూర్తిగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. స్టేట్ సిలబస్ స్థానంలో ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ ను తీసుకొచ్చేందుకు ఇప్పటికే ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. అయితే, సిలబస్‌ను పూర్తిగా మార్చినా పరీక్షలను ఎప్పటిలాగే

మిగతా 2 లో




# సీఎం భారీ కుంభకోణం

## కేటీఆర్ ఆరోపణలు

### ఈ స్కాం రూ. 8,888 కోట్లు ఉంటుందని సంచలన వాఖ్యలు




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ స్కాం రూ. 8,888 కోట్లు ఉంటుందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవి పోతుందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్):ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారని ఆరోపణలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్

మిగతా 2 లో




# రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా ఖైరతాబాద్

### ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక తప్పదా..?

### ఉప ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందా..

### కోర్టు తీర్పుతో.. రాజకీయ పార్టీల్లో గందరగోళం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వస్తుందని పొలిటికల్ సర్కిల్ జోరుగా చర్చ జరుగుతోంది. ఖైరతాబాద్ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నిక వస్తుందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉండగా ఉప ఎన్నిక ఎందుకు వస్తుందనేది మీ అనుమానం రాదా.. అక్కడే ఉంది అసలు కథ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఖైరతాబాద్ నియోజకవర్గం

మిగతా 2 లో

తెలంగాణలో మరో ఉప ఎన్నిక రాబోతుందా..! ఖైరతాబాద్‌లో బై ఎలక్షన్ తప్పదని అని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరగ్నుతుంది. కోర్టు తీర్పుతో అక్కడ మాత్రం ఉప ఎన్నిక తప్పక పోవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందా.. అంతేకాదు అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసుకుందా అంటే ఔననే మాట పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తోంది.





## కేటీఆర్‌కు మంత్రి పొంగులేటిరెడ్డి సవాల్

### టెండర్లు అవకతవకలను నిరూపిస్తే మంత్రిగా రాజీనామా చేస్తా

.. వివరాలు 2లో




## రైతన్నకు అండగా రైతు ధర్నాకు బీఆర్ఎస్ పిలుపు

### ధర్నా వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయనున్న బీఆర్ఎస్

.. వివరాలు 2లో




## యువతలో పొగాకు వాడకంపై కేంద్రం సలహాల జారీ

### విద్యా సంస్థలలో పొగాకు నియంత్రణకు చర్యలు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): యువతలో పొగాకు వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్రం రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒక సలహాను జారీ చేసింది. పొగాకు రహిత విద్యా సంస్థల మార్గదర్శకాలు మరియు మాన్యువల్‌ను సమర్థవంతంగా అమలు చేయడం కోసం కేంద్ర

మిగతా 2 లో



# ఈ నెల 28న రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన

### ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి అధికారులతో సమీక్షా



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఈ నెల 28వ తేదీన రాష్ట్రానికి వస్తున్న రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. రాష్ట్రానికి తన ఒకరోజు పర్యటన సందర్భంగా, గౌరవ రాష్ట్రపతి ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా

మిగతా 2 లో

# నదిలోనే 12 వేలకు పైగా నిర్మాణాలు

### పలుచోట్ల ఏకంగా వెలసిన కాలనీలు

### నిర్వాసితులతో మంత్రి పొన్నం భేటీ

### డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ప్రతిపాదన

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): మూసీ ప్రక్షాళనకు తొలి అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది అభివృద్ధి పనులు ఊపందుకోనున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సన్నాహాలు చేస్తోంది. ఈ తొలగింపులో సర్వం కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వనున్నట్టు

మిగతా 2 లో






## లడ్డూ తయారీకి టీటీడీకి విజయ డైరీ ప్రతిపాదనలు

### స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేస్తామంటూ లేఖ

.. వివరాలు 2లో

## కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు

### కంట్రోల్ వింగ్ పోషించిన పాత్రపై అధికారులను కమిషన్ ప్రశ్నలు



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లుగా పనిచేసిన ఈఈ, సీఈ,ఎస్ఈ శనివారం నీటిపారుదల శాఖ

మిగతా 2 లో

## 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా చర్యలు

### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఐటీఐలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కార్మిక,

మిగతా 2 లో



## స్థానిక ఎన్నికలు నేపథ్యంలో కాంగ్రెస్ జిల్లాలపై ఫోకస్

### గాంధీభవన్‌లో జిల్లాల వారీగా సమీక్షలు ప్రారంభం

.. వివరాలు 2లో

# ప్రైవేటు హాస్పిటళ్లలో టాస్క్ ఫోర్స్ నిరంతరం తనిఖీలు

**అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**ప్రతి నెల తనిఖీ వివరాలు రిపోర్ట్ చేయాలని సూచనలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రైవేటు, కార్పోరేట్ హాస్పిటళ్లలో టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు మంత్రి దామోదర రాజనర్సింహ. తనిఖీల వివరాలను ప్రతి నెల తనకు రిపోర్ట్ చేయాలని సూచించారు. సెక్రటేరియెట్ లో వైద్యశాఖ అధికారులతో సమావేశమయ్యారు మంత్రి. ఫుడ్ సెక్యూరిటీ అధికారులు హాస్పిటళ్లలో డైట్ క్యాంటీన్లను తనిఖీలు చేయాలని చెప్పారు. ఆరోగ్యశాఖలోని అన్ని విభాగాల హెచ్ఓడి లు జిల్లాల్లోని హాస్పిటల్స్ ను విజిట్ చేయాలని సూచించారు. హాస్పిటల్ హెచ్ఆర్, అటెండెన్స్, ఎక్విప్ మెంట్, మెడిసిన్, సానిటేషన్, డైట్ సహా ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లలో పేషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు హెల్త్ మినిస్టర్.అన్ని హాస్పిటళ్లలో అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచాలన్నారు. ఏజెన్సీల్లో గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈడీడీ కంటే వారం రోజుల ముందే సమీపంలోని హాస్పిటల్ కు తరలించి, బర్త్ వెయిటింగ్ రూమ్స్ ను కేటాయించాలన్నారు. ఐటీడీఏల పరిధిలో హాస్పిటళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు మంత్రి. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు, హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, టాస్క్ ఫోర్స్ కమిటీలపై ప్రతి నెలా రివ్యూ చేస్తానన్నారు మంత్రి దామోదర. అన్ని వివరాలతో రివ్యూకు అటెండ్ కావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ దవాఖాన్లలో బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# సీఎం భారీ కుంభకోణం

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి.. ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారు. ఇందులో టెండర్ దక్కించుకున్న సదరు కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీ జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారు. 1137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి బావమరిది మాత్రం 80శాతం పని అంటే రూ. 1000 కోట్ల పని చేస్తోంది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇంత పెద్ద భారీ కుంభకోణానికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారు. తాను బీఆర్ఎస్ ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వహించిన పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయి అవకాశం ఉంది అని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

## కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. కేటీఆర్ చెప్పినట్లు అమృత్ స్కీమ్ కింద టెండర్లు అయినట్లు నిరూపిస్తే తాను మంత్రిగా రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ చేసిన ఆరోపణలను నిరూపించాలన్నారు. ఈ విషయమై శనివారం(సెప్టెంబర్21) పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఆరోపణలను నిరూపించకపోతే కేటీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా చెప్పాలన్నారు. రూ.3వేల6వందల కోట్లు కాస్తా రూ.8888 కోట్లు ఎలా అయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను గత ప్రభుత్వమే వాళ్లు దిగిపోయే సమయంలో 3 ప్యాకేజీల కింద ఇచ్చారని చెప్పారు.

## రైతన్నకు అండగా రైతు ధర్నాకు బీఆర్ఎస్ పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రైతన్నకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ రైతు ధర్నాకు పిలుపునిచ్చింది. రుణమాఫీ, రైతు బంధు, పంట బోనస్ కోసం రైతుధర్నా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయనుంది. సెప్టెంబర్ 27వ తేదీ శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా నంగునూరు వేదికగా రైతు ధర్నా నిర్వహించనున్నట్లు మాజీమంత్రి హరీశ్‌రావు తెలిపారు. రైతు ధర్నాకు పెద్ద ఎత్తున కదిలి రావాలని రైతన్నలకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టబోమని చ్చరించారు.రైతు ధర్నాపై హరీశ్‌రావు శనివారం(సెప్టెంబర్21) రైతులు,పార్టీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# స్థానిక ఎన్నికలు నేపథ్యంలో కాంగ్రెస్ జిల్లాలపై ఫోకస్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలపై ఫోకస్ పెట్టింది. గాంధీభవన్‌లో శనివారం నుంచి జిల్లాల వారీగా సమీక్షలు ప్రారంభమయ్యాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలపై మీటింగ్ జరిగినది. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పటిష్టత, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి అర్హులందరికీ లబ్ధి పొందేలా తీసుకోవాల్సిన అంశాలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా తొలుత వరంగల్ జిల్లాలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ మీటింగ్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జ్‌లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, అనుబంధ సంఘాల బాద్యులు, మాజీ ప్రజా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం తిరుగులేని విజయం సాధించాలని, ఈ స్థానిక సంస్థల ఎన్నికలను టార్గెట్ చేసినట్లు పార్టీ వర్గాల సమాచారం.

### 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా చర్యలు

ఉపాధి శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ గా మారుస్తున్న నేపథ్యంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా సిలబస్ ను అప్ గ్రేడ్ చేయాలని, సిలబస్ మార్పుకు కమిటీని నియమించి నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. అవసరమైతే స్కిల్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలని సీఎం సూచించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ఆదేశించారు.

# ఇంటర్ విద్య పటిష్టతకు కొత్త విద్యా విధానానికి శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించి ఎన్‌సీఈఆర్‌టీలో గణితం ఒక్కటే సబ్జెక్టుగా ఉంచేందుకు ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా గణితాన్ని రెండు భాగాలుగా విభజించి 1ఏ, 1బీ, 2ఏ, 2బీలుగా ప్రవేశపెట్టనున్నారు. జేఈఈ, సీయూఈటీ, క్లాట్ లాంటి పరీక్షల్లో వచ్చే ప్రశ్నలు ఎక్కువగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ ఆధారంగానే వస్తుండటంతో ఆ విషయాన్ని గుర్తించి మార్పులు చేయాలని ఇంటర్ బోర్డు ఈ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో సర్కార్ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో కూడా అదే విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థులను మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

అద్దె ఇంట్లో ఉండే, ఇచ్చిన వారికి

# కొత్త చట్టం అమలు



**అద్దె ఇంట్లో నివసించడం లేదా అద్దె ఆస్తిని కలిగి ఉండటం చట్టాలచే నియంత్రించబడే నిర్దిష్ట హక్కులు మరియు బాధ్యతలతో వస్తుంది. మీరు అద్దెదారు లేదా భూస్వామి అయినా, వివాదాలను నివారించడానికి మరియు సాఫీగా అద్దె అనుభవాన్ని నిర్ధారించడానికి ఈ నిబంధనల గురించి తెలుసుకోవడం ముఖ్యం.**

(తీన్మార్ న్యూస్ లీగల్ పాయింట్)

అద్దె ఇళ్లకు కొత్త నిబంధనలు: కౌలుదారు హక్కులు:
అద్దె చెల్లించమని లేదా ఇతర కారణాల వల్ల ఇంటి యజమాని నీరు లేదా విద్యుత్ వంటి ముఖ్యమైన సేవలను నిలిపివేస్తే, వారిపై ఫిర్యాదు చేయడానికి మీకు హక్కు ఉంటుంది. ఈ అభ్యాసం చట్టవిరుద్ధం మరియు అద్దెదారులు అటువంటి చర్యల నుండి రక్షించబడతారు.
ఇంటి యజమానులు ముందస్తు నోటీసు లేకుండా అద్దె ప్రాంగణంలోకి ప్రవేశించలేరు. నిబంధనల ప్రకారం, వారు మీ ఇంటిని సందర్శించడానికి కనీసం 24 గంటల ముందు మీకు తెలియజేయాలి. ఈ నియమం మీతో నివసిస్తున్న మీ కుటుంబ సభ్యులకు కూడా వర్తిస్తుంది
మీరు అద్దె ఇంట్లో ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉండాలని ప్లాన్ చేస్తే, అధికారిక అద్దె ఒప్పందాన్ని కలిగి ఉండటం మంచిది. ఈ ఒప్పందం అద్దె, నిర్వహణ ఛార్జీలు మరియు నోటీసు వ్యవధితో సహా అద్దె నిబంధనలను వివరించాలి.



K.Vishwanath M.Sc,MA,B.Ed,
LLB Advocate
Cell:9603139387

### పెళ్లికాని అద్దెదారులు :

కొన్ని చోట్ల, పెళ్లికాని వారికి అపార్ట్‌మెంట్లు లేదా గదులను అద్దెకు ఇవ్వడానికి నిర్దిష్ట నియమాలు ఉన్నాయి. అయితే, మీరు ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఒకే చోట ఉంటే, ఎటువంటి చట్టపరమైన చిక్కులను నివారించడానికి ఒక ఒప్పందాన్ని కలిగి ఉండటం మంచిది.

### నిర్వహణ ఛార్జీలు:

నిర్వహణ రుసుమును వసూలు చేయడానికి భూస్వాములు అనుమతించబడతారు, అయితే ఇది అద్దె మొత్తంలో 50శాతం మించకూడదు. ఏదైనా అధిక నిర్వహణ ఛార్జీలు చట్టం ప్రకారం అనుమతించబడవు.

## అద్దె పెంపు నిబంధనలు

అద్దె పెంపుదలకు సంబంధించిన నియమాలు రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటాయి. ఉదాహరణకు, కర్నాటకలో, ఇంటి యజమానులు అద్దెను పెంచే ముందు కనీసం మూడు నెలల నోటీసును అందించాలి. బెంగుళూరు వంటి నగరాల్లో, అద్దె ఒప్పందం సాధారణంగా యజమాని సంవత్సరానికి 5 నుండి 10 శాతం వరకు మాత్రమే అద్దెను పెంచడానికి అనుమతిస్తుంది. ఇది అద్దెలో ఆకస్మిక మరియు గణనీయమైన పెంపును నిరోధిస్తుంది, అద్దెదారులపై అన్యాయంగా భారం పడకుండా చూస్తుంది.
ఈ నియమాలను అర్థం చేసుకోవడం అద్దెదారులు వారి హక్కులను రక్షించడంలో సహాయపడుతుంది మరియు భూస్వాములు చట్టపరమైన అవసరాలకు కట్టుబడి ఉండేలా చూసుకోవచ్చు. మీరు ఆస్తిని అద్దెకు తీసుకున్నా లేదా అనుమతించినా, న్యాయమైన మరియు గౌరవప్రదమైన భూస్వామి-అద్దెదారు సంబంధాన్ని కొనసాగించడానికి సమాచారం అందించడం కీలకం.

# రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా ఖైరతాబాద్

**మొదటి పేజీ తరువాయి**




నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం బీఆర్ఎస్ కేవలం ప్రతిపక్షానికి మాత్రమే పరిమితం కావడంతో దానం నాగేందర్ ఆలోచన తీరులో మార్పు వచ్చింది. వెంటనే దానం నాగేందర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో అధికార పార్టీలో చేరిన దానం నాగేందర్ తన హవాను కొనసాగిస్తూ వస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్న దానం నాగేందర్ కు మొన్నటి పార్లమెంట్ ఎన్నికల రూపంలో పెద్ద సవాల్ వచ్చి పడింది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో దానం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థిగా సికింద్రాబాద్ స్థానం నుంచి బరిలో నిలిచి ఓడిపోయారు. అయితే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన దానం నాగేందర్ కు ఇప్పుడు ఇదే పెద్ద ఇష్యూగా మారింది. గతంలో చాలా మంది ఎమ్మెల్యేలు ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి చేరారు. కానీ వారికి రానీ సమస్య ఇప్పుడు దానం నాగేందర్ విషయంలో వచ్చి పడింది. ఇప్పుడు ఇదే దానంకు పెద్ద సమస్యగా మారింది. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత ప్రకటించాలని ఇప్పటికే బీఆర్ఎస్ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై ఇటీవల స్పందించిన హైకోర్టు నెల రోజుల్లో స్పీకర్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఇప్పటి వరకు బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. వారిలో ఒక దానం నాగేందర్ మినహా మిగితా వారికి సాంకేతికంగా అనర్హతను తప్పించుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో దానం నాగేందర్ కు మాత్రం చిక్కులు తప్పకపోవ్చనేది రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన పీఏసీ ఛైర్మన్ ప్రకటన చూస్తే రాజకీయంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ ఒక స్పష్టతతో ఉన్నట్లు తెలుస్తోంది. అరికపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పడంతోనే పీఏసీ ఛైర్మన్ గా ప్రకటించామని స్పీకర్ కార్యాలయం ప్రకటించింది. అంటే మిగితా ఎమ్మెల్యేలు కూడా అదే చెప్పే అవకాశం లేకపోలేదు. దీంతో వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తించబడుతారు. అప్పుడు వారిపై అనర్హత కూడా ఉండకపోవచ్చనేది విశ్లేషకుల అంచనా.. కానీ దానం నాగేందర్ విషయంలో మాత్రం ఇది వర్తిస్తుందా అనేది సందేహంగా మారింది. ఎందుకంటే దానం నాగేందర్ కాంగ్రెస్ గుర్తుపై లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారు. అందుకు గాను దానంపై స్పీకర్ చర్యలు తీసుకునే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. ఆ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. హైకోర్టు కూడా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై నెల రోజుల్లో నిర్ణయం ప్రకటించమని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మరో ఆలోచన చేస్తున్నట్టు టాక్. ఇందులో భాగంగా ఇప్పటికే దానం నాగేందర్ కు సంకేతాలు కూడా ఇచ్చినట్టు సమాచారం. ఉప ఎన్నికకు సిద్ధంగా ఉండాల్సిందిగా దానం నాగేందర్ కు కాంగ్రెస్ అధిష్టానం చెప్పిందట. స్పీకర్ నిర్ణయానికి ముందే దానం నాగేందర్ తో రాజీనామా చేయించాలా లేక స్పీకర్ అనర్హుడిగా ప్రకటించే వరకు వేచి చూడాలా అన్న ఆలోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారట. ఏది ఏమైనా ఉప ఎన్నికను మాత్రం ఎదుర్కోక తప్పదు అన్న భావనలో కాంగ్రెస్ ఉందట. ఉప ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలనే కృత నిశ్చయంతో ఉందని గాంధీ భవన్ వర్గాలు అంటున్నాయి. దానికి అనుగుణంగానే కాంగ్రెస్ వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఉప ఎన్నిక వ్యూహంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గంపై ఇప్పటి నుంచే స్పెషల్ ఫోకస్ పెడుతున్నట్లు తెలిసింది. వీలైనన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఇక నుంచి ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే చేపట్టాలని రేవంత్ డిసైడ్ అయ్యినట్టు సమాచారం. మొత్తానికి ఇప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వస్తుందా లేదా అనేది మాత్రం అతి కొద్ది రోజుల్లోనే తేలనుంది. ఒక వేళ ఉప ఎన్నిక అనివార్యమైతే ఇక్కడి జనాలు ఏ పార్టీనీ ఆదరిస్తారు.. గెలుపు ఎవరిని వరిస్తుంది. ఉప ఎన్నిక కోసం పార్టీలు ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తాయో వేచి చూడాలి.

# నదిలోనే 12 వేలకు పైగా నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి**

సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. మూసీ అభివృద్ధి ప్రాజెక్టు పనులు ప్రారంభమవాలంటే ముందుగా ఆక్రమణలన్నీ తొలగించాల్సి ఉంటుంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని షెడ్లు, గోదాంల కూల్చివేతనూ చేపట్టనున్నారు. మూడు నెలలుగా హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల రెవెన్యూ, సర్వే, ఎంఆర్‌డీసీఎల్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో పశ్చిమాన ఔటర్ రింగ్ రోడ్డు నుంచి తూర్పున కొర్రేముల వద్ద ఉన్న ఔటర్ వరకు సర్వేను పూర్తి చేశారు. నార్సింగ్ నుంచి నాగోల్ బ్రిడ్జి వరకు దాదాపు 25 కిలోమీటర్ల మేర ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో 12 వేలకు పైగా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో హైదరాబాద్ జిల్లాలోని ఆసిఫ్‌నగర్, అంబర్‌పేట, బహదూర్‌పురా, చార్మినార్, గోల్కొండ, హిమాయత్‌నగర్, నాంపల్లి, సైదాబాద్‌ల పరిధిలో పెద్దఎత్తున ఆక్రమణలు జరిగినట్టు తేల్చారు. బహదూర్‌పురా, సైదాబాద్, అంబర్‌పేట మండలాల పరిధిలో అధికంగా నిర్మాణాలు ఉన్నాయి. చాలావరకు మూసీ నదిలోనే కాలనీలు సైతం ఏర్పడ్డాయి. 30, 40, 60 గజాల్లోనే ఇండ్లు కట్టుకున్నారు. మధ్యలో 10 అడుగుల దారి కూడా లేకుండా నిర్మించుకున్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండల పరిధి రామంతాపూర్, భగాయత్ తదితర ప్రాంతాల్లో ఏకంగా కాలనీలే ఉన్నాయి. కొందరు గోదాములు, షెడ్‌లు ఏర్పాటు చేసి పెద్దఎత్తున వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే వీటిని తొలగించే ప్రక్రియను ప్రారంభించనున్నారు.

**నిర్వాసితులకు డబుల్ బెడ్రూం**

మూసీ ప్రక్షాళన నేపథ్యంలో ఆక్రమణలను తొలగించేందుకు మూసీ రివర్ ఫ్రంట్ అథారిటీ హైడ్రా సహకారం తీసుకోనుందని తెలుస్తోంది. నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పిల్లిగుడిసె, వనస్థలిపురంలో పర్యటించారు. మూసీలో ఇండ్లు నిర్మించుకున్న వారితో మాట్లాడారు. డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

# ఈ నెల 28న రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన

**మొదటి పేజీ తరువాయి**

ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. గౌరవనీయులైన రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆర్%డ%బీ శాఖకు ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.

# యువతలో పొగాకు వాడకం పై కేంద్రం సలహాల జారీ

**మొదటి పేజీ తరువాయి**

విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు సలహాలను జారీ చేశాయి. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం మరియు విద్యా సంస్థలలో పొగాకు నియంత్రణ చర్యలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించడం లక్ష్యం. విద్యార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి పొగాకు రహిత విద్యా సంస్థల మాన్యువల్ మరియు మార్గదర్శకాలను స్వీకరించడానికి పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలతో సహా విద్యాసంస్థలను ఈ సలహా ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా పిల్లలు మరియు యుక్తవయస్కులపై పొగాకు వినియోగం యొక్క భయంకరమైన ప్రభావాలను ఈ సలహా నొక్కి చెబుతుంది. గ్లోబల్ యూత్ టుబాకో సర్వే 2019 యొక్క అన్వేషణలను ఇది దృష్టిని ఆకర్షిస్తుంది, ఇది భారతదేశంలోని 13 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పాఠశాల విద్యార్థులలో 8.5 శాతం మంది వివిధ రూపాల్లో పొగాకును వినియోగిస్తున్నారని వెల్లడించింది. జీవితకాల పొగాకు వినియోగదారులలో 55 శాతం మంది 20 సంవత్సరాల కంటే ముందే అలవాటు చేసుకుంటారని సర్వే పేర్కొంది. పొగాకు వ్యసనం యొక్క ప్రమాదాల నుండి యువతను రక్షించడానికి అన్ని వాటాదారుల సహకార ప్రయత్నాల అవసరాన్ని సలహా నొక్కి చెప్పింది.

# లడ్డూ తయారీకి టీటీడీకి విజయ డైరీ ప్రతిపాదనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): తిరుమల లడ్డూ వివాదం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన విజయ డైరీ బంపర్ ఆఫర్ ఇచ్చింది. తిరుమల లడ్డూ తయారీకి తాము స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేస్తామని టీటీడీకి ప్రతిపాదన పంపింది. టీటీడీకి సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ పశు సంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సభ్యసాచి ఘోష్ తెలిపారు. ఈ మేరకు ఆయన టీటీడీ కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావుకు శనివారం లేఖ రాశారు. దేశ వ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డైరీ సంస్థ ప్రసిద్ధి చెందినదని, వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్రను కలిగి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. విజయ డైరీ ఉత్పత్తులలో నాణ్యతను నిర్ధారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతుందని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి విజయ డైరీ సంస్థ సన్నద్ధతను తెలియజేశారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. దేవస్థానానికి, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఘోష్ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు

**మొదటి పేజీ తరువాయి**

ప్రధాన కార్యాలయం జలసౌధలో కమిషన్ ముందు హాజరయ్యారు. మూడు బ్యారేజీలలో క్వాలిటీ కంట్రోల్ వింగ్ పోషించిన పాత్రపై అధికారులను కమిషన్ ప్రశ్నించింది. ఈ ప్రశ్నలకుగాను క్వాలిటీ కంట్రోల్ అధికారులు కమిషన్‌కు విభిన్న సమాధానాలు చెప్పడం గమనార్హం. బ్యారేజీల సైట్ విజిట్ ఎన్ని రోజుల కొకసారి చేసేవారని అధికారులను కమిషన్ ప్రశ్నించింది. రెండు మూడు నెలలకొకసారని ఒకరు, అసలు సైట్ విజిట్ చేయలేదని మరొకరు పొంతన లేని సమాధానాలిచ్చినట్లు తెలిసింది. అన్నారం బ్యారేజ్ డిజైన్ సరిగా లేదని అన్నారం బ్యారేజ్ ఈఈ కమిషన్‌కు చెప్పారు. వరదకు తగ్గట్టుగా అన్నారం బ్యారేజ్ డిజైన్ లేదని తెలిపారు.తక్కువ వరదకు డిజైన్ చేస్తే ఎక్కువ వరద వస్తోందన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## తిరుమల లడ్డూకు రాజకీయ రంగు..

రాజకీయ నేతలు ఏ అంశాన్ని తేలిగ్గా వదలరు. అందులోనూ ఓటర్ల మనోభావాలపై ప్రభావం చూపే ప్రతి అంశాన్ని చూపుతుంది. ప్రధానంగా తిరుమలకు ప్రతి రోజూ వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. హిందువులతో పాటు అనేకమంది తిరుమల వెంకటేశ్వరుడిని తమ ఇంటి దేవుడిగా భావిస్తారు. అందుకే రాజకీయాలకు తిరుమల వేదికగా మారింది. రాజకీయ రగడకు చిరునామాగా మారుతుంది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలతో తిరుమల వివాదం మళ్లీ వెలుగులోకి వచ్చింది. తిరుమలలో గత వైసీపీ ప్రభుత్వంలో తయారు చేసిన లడ్డూలో జంతువుల నూనెను కలపారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యి విషయానికొస్తే సాధారణంగా టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఇ- ప్రోక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. ఇన్ని అంచెలు దాటి కల్తీ నెయ్యి, అది కూడా జంతువుల కొవ్వు నుంచి తీసింది వాడటం అనే టాపిక్ భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. ఆవు నెయ్యా? జంతువుల కొవ్వా? ఏది నిజం? × ప్రతీ రోజు 300–500 లీటర్ల నెయ్యి వినియోగం × నెయ్యిని కొనుగోలు చేసే మార్కెటింగ్ విభాగం × ప్రతీ 6 నెలలకోసారి టెండర్లు × ల్యాబ్‌లో నెయ్యి నాణ్యతపై పరీక్షలు × 2021 మార్చి వరకు నందిని బ్రాండ్ (కర్నాటక) నెయ్యి సరఫరా × తక్కువ ధరకి సప్లయ్ చేయలేమంటూ తప్పుకున్న నందిని × తమిళనాడు, ఢిల్లీకి చెందిన కంపెనీలు నెయ్యి సరఫరా2021 మార్చి వరకు టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా అయ్యేది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో ఒ–3 గా నిలిచింది. అయినా కూడా ఎల్–1, ఎల్–2 అనుమతితో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తిరుమలకు అవసరైన నెయ్యిలో కేవలం 20 శాతం సప్లై చేసింది. ఆ తర్వాత నుంచి మాత్రం టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. యూపీకి చెందిన ప్రీమియర్ ఎల్–1 గా, ఎల్–2గా ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసేందుకు అర్హత పొందగా కేజీ నెయ్యి రూ. 424 లు ప్రకారం టీటీడీకి సప్లై చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఈ ధరకు తమకు గిట్టుబాటు కాదంటూ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. టీటీడీకి నాణ్యమైన నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయలేమని ఫెడరేషన్ తేల్చి చెప్పింది. దీంతో తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి. అటు వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ సీయేఎల్ఎఫ్ ల్యాబ్ నిర్ధారించింది. జులై 8, 2024న లడ్డూను టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించగా.. ఎన్డీడీబీ సీయేఎల్ఎఫ్ ల్యాబ్ జులై 17న నివేదిక ఇచ్చింది. అందులో అడ్డూలో వినియోగించిన పదార్థాలను వెల్లడించారు. ఆ ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం లడ్డూలో.. సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, జంతు కొవ్వు, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదిక ఇచ్చింది. కాగా ఎన్డీడీబీ సీయేఎల్ఎఫ్ ల్యాబ్ కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందింది. ఈ మేరకు ల్యాబ్ రిపోర్ట్‌ను టీడీపీ సీనియర్ నేత ఆనం వెంకటరమణారెడ్డి మీడియాకు అందజేశారు. తిరుమల వెంకన్న స్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కచ్చితంగా సీరియస్ ఎంక్వయిరీ చేస్తామని ఆయన తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించేలా కుంభకోణానికి పాల్పడిన వారు సర్వ నాశనమైపోతారని మండిపడ్డారు. క్వాలిటీ నెయ్యి కేజీ కొనాలంటే రూ. 1000 పైగా ఖర్చవుతుందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.320కి నెయ్యి టెండర్లు పిలిచిందన్నారు. నలుగురికి నెయ్యి టెండర్ కాంట్రాక్టు ఇచ్చారని, క్వాలిటీ నెయ్యి రూ.320కి ఇచ్చేవారు ఎవరైనా ఉన్నారా అని ఆనం వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కనుక వెంటనే దానిపై విచారణ జరిపించి.. నిజా నిజాలు తేల్చి తప్పు చేసిన వారికి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు భక్తులు. అయితే దీనిపై వైసీపీ నేత, మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఖండించారు. అలాంటి ఘటనలు జరిగి ఉంటే తాము కుటుంబ సభ్యుల మొత్తం ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, చంద్రబాబు సిద్ధంగా ఉన్నారా? అంటూ ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు తిరుమల లడ్డూపై విషప్రచారానికి దిగారంటూ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. తమ హయాంలో ఏం జరిగిందన్న దానిపై అవసరమైతే విచారణ జరిపించుకోవచ్చని, ప్రభుత్వం అధికారంలో ఉంది మీరే కదా? అంటూ ప్రశ్నించారు. తమ కుటుంబం హిందూ మతవిశ్వాసాలతో పాటు భక్తి శ్రద్ధలకు నిలయమని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దీనికి టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తిరుమలను ఐదేళ్ల పాటు భ్రష్టుపట్టించింది మీరు కాదా? చంద్రబాబు అన్న దానిలో నిజముందంటూ ఆయన వ్యాఖ్యానించారు. నిజానికి తిరుమల లడ్డూ తయారీలో జంతువుల నూనెను వాడుతుంటే దాని తయారుదారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్న తలెత్తుతుంది. తిరుమలలో లడ్డూలను తయారు చేసేది తిరుమలలోనే. అందుకు కూడా అత్యాధునికమైన వంట శాలను కూడా ఏర్పాటు చేశారు. నేతిని కాకుండా జంతువుల నూనెను అందులో వేస్తే తయారీదారులు ఎందుకు ఊరుకుంటారన్న ప్రశ్న వైసీపీ నేతల నుంచి వస్తుంది. మరోవైపు హిందూ మనోభావాలు దెబ్బతీసే విధంగా, తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా వైసీపీ, టీడీపీ ప్రయత్నిస్తున్నాయంటూ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని చంద్రబాబుకు షర్మిల సవాల్ విసిరారు. ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రయత్నించవద్దంటూ రెండు పార్టీలకూ షర్మిల హితవు పలికారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన ఆరోపణలపై నిజానిజాలను నిగ్గు తేల్చాలని షర్మిల డిమాండ్ చేశారు

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**– ఎస్సై చలిగంటి నరేష్**





గరిడేపల్లి, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ కీతవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎస్సై నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.

అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఏఎస్ఐ సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, హోంగార్డ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగార్జున, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆశా వర్కర్స్ డే



### వైద్య అధికారులు, ఆశ వర్కర్ సన్మానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఆశ వర్కర్ల డే పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీలో పనిచేయుచున్న ఆశాలకు మున్సిపల్ చైర్మన్ బి. ప్రకాశ్ వైస్ చైర్మన్ ఏ. సరిత సైదిరెడ్డి, కమీషనర్ ఏ అశోక్ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపి ప్రభుత్వ హాస్పటల్ లో అత్యధిక ప్రసవాలు చేపించిన ఆశాలు వై.మంజుల, ఏ.సీత లకు సన్మానించారు. పిహెచ్సి వైద్యా ధికారి డాక్టర్ పి.నాగిని సి .హెచ్. ఓ. స్. శ్రీనివాస్ సూపర్వైజర్ డి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది జిఎం నర్సయ్య ఎం. పుష్ప, జి. సునీత, ఎం.రేణుక ఆశాలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు సిబ్బంది వైద్యాధికారులు ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ బ్యాంకు ను ప్రారంభించిన డిపిఆర్ఓ ఉమాదేవి

### పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు గాని ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకూడదని పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత మహిళా సంఘాల నినాదంతో గ్రామంలో ప్లాస్టిక్ వద్దు స్టీల్ ముద్దు ధ్యేయంతో గ్రామంలో స్వచ్ఛతహి కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును వనపర్తి డిఆర్డిఓ ఉమాదేవి స్టీల్ బ్యాంకు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ప్లాస్టిక్ రహిత గ్రామంగా పిన్నంచర్ల గ్రామాన్ని తీర్చిదిద్దుదామని ఆమె అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ అధికారి సుజాత,ఎంపీఓ శ్రీరాంరెడ్డి,స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్, ఏపిఎంవెంకట్ గ్రామ సంఘ అధ్యక్షురాలు, కార్యదర్శి కోఆర్డినేటర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ అన్వర్ పాషా, గ్రామ విఓఏలు ఇంద్రావతి, రవి పినంచర్ల మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ప్రభుత్వ బాలుర హైస్కూల్లో దొంగతనం



ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని స్థానిక జాతర మైదానం వద్ద గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో దొంగతనం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలోని ఇంగ్లీష్ ల్యాబ్ గది తాళాలు విరగొట్టి ల్యాబ్ లోని కంప్యూటర్ సిస్టం ఎత్తుకెళ్లారు. అంతేకాక ల్యాబ్ లోని వస్తువులు ధ్వంసం చేశారు. ఇట్టి విషయంపై స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి కేసును నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.నరేందర్ తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి సమస్యలు పరిష్కరించాలని

**– మండల పరిషత్ అధికారి: సోమ సుందర్ రెడ్డి కి వినతి**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు నేరేడుచర్ల మండలం పరిషత్ అభివృద్ధి అధికారి సోమసుందర్ రెడ్డి కి మండలం పంచాయతీ అధికారి హరి సింగ్ కి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మచ్చ నరసింహ మాట్లాడుతూ కార్యదరుల పై పని భారం పెరగటం తో పాటు సొంతంగా డబ్బులు వెచ్చించి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు నిర్వహించినాము వాటికీ ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని మళ్ళీ పనులు చెయ్యడం వల్ల రోజు రోజుకి ఆర్థిక భారం పెరుగుతుందని. గ్రామ సమస్యలతో తీవ్రమైన మానసిక ఆర్థిక ఒత్తిడిని ఎదురకొంటున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బతుకమ్మ దసరా ఉత్సవాల నిర్వహణ కార్యదర్శులకు పెను భారంగా మారానున్నదని గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులను వెంటనే మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస రావు, నాగేశ్వరావు, హుస్సేన్, రమ, అరుణ శ్రీ. పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్లమండలంలో సోమారం గ్రామంలో సిఎం సహాయ నిధి క్రింద లబ్దిదారులకు కన్నెబోయిన వెంకన్న 60000, పురాణం రాములు 14500, పెద్దపంగా ప్రియాంక 30000 వచ్చిన చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీముద్దీన్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, అజయ్, బుజ్జయ్య, అజ్జు, వెంకయ్య, రంగప్ప, సైదులు, కృష్ణారావు, రవి,రంగప్ప కర్ణాకర్, లక్ష్మయ్య,సైదులు, ఆంజనేయులు,తదితరులు కార్యకర్తలు అందజేశారు.

## ఇసుకాసురుల ఇష్టారాజ్యం

### రంగాపురంలో అక్రమంగా ఇసుక డంపులు



పెబ్బేరు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో కృష్ణానది పరీవాహక ప్రాంతంలో ఇసుక మాఫియా పెట్రేగి పోతుంది. స్థానికంగా ఉన్న నది నుంచి పెద్ద మొత్తంలో ఇసుకను తవ్వి డంపులు చేసుకొనిస్తానిక బీఆర్ఎస్ నాయకులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఠాగా ఏర్పడి కొంతమంది ఇసుక దందా చేసేవాళ్లు రంగాపురం శివారు ప్రాంతాల్లో ఏకంగా భారీ మొత్తంలో ఇసుక డంపులను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని రంగాపురం గ్రామం లోని ఇద్దరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా భారీ మొత్తంలో ఇసుకను డంపు చేశారు. చుట్టుపక్కల వాగుల నుంచి, కృష్ణానది నుంచి సేకరించిన ఇసుకను కొన్నిచోట్ల ఈ విధంగా డంపు చేసి అర్ధరాత్రులు వేరే ప్రాంతాలకు తరలించుకు పోతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇదే దందా చేసిన రంగాపురం గ్రామానికి చెందిన ఇద్దరు సదరు వ్యక్తులు ఈ ఇసుక డంపును ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండలంలోని కృష్ణానది నుండి తీసుకువచ్చిన ఇసుకను భారీ మొత్తంలో డంప్ చేసి తర్వాత అర్ధరాత్రిలు జెసిబి సాయంతో ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా గద్వాలకు తరలిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఈ రవాణా కోసం మూడు ట్రాక్టర్లను రెండు టిప్పర్లను వినియోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ అక్రమ దందాను కట్టడి చేయడంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమంగా ఇసుకను తరలించకపోతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారి శ్రీహితను ఆశీర్వాదించిన బడే నాగజ్యోతి



వెంకటాపుర్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపుర్ మండలం, నర్సాపూర్ గ్రామానికి చెందిన జనార్ధన్ – మౌనిక (లక్ష్మి )ల పుత్రిక శ్రీహిత మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మాజీ జడ్పీటీసి రుద్రమదేవి అశోక్, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయరాం నాయక్, ములుగు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ శీలం మధు, యూత్ జిల్లా అధ్యక్షులు కోగిలా మహేష్,ములుగు పీఏసీఎస్ డైరెక్టర్ బైకని సాగర్, తదితరులు పాలుగోన్నారు.

## మృతిచెందిన వారి కుటుంబాలకు చల్లా పరామర్శ..



వరంగల్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గుండె కర్నాకర్ తండ్రి గుండె బుచ్చయ్య కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది. శనివారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుచ్చయ్య కుటుంబ సభ్యులను పరారమర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి మాజీ ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బుచ్చయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్‌ల నియామకం





పెబ్బేరు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించిన పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలానికి పెద్ద పీట వేశారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని పాండేశ్వర్ రెడ్డి భార్య గౌని ప్రమోదిని, వైస్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,డైరెక్టర్లుగా వీరబాబు, ఆంజనేయులు,బత్తుల కవిత, ఈరసాని రామన్ గౌడ్, పెద్దింటి రామకోటి, బి.కృష్ణయ్యనరసింహనాయుడు, మధుగని శంకర్, వెంకటేష్ నాయక్, మోతే రాములు, చంద్రకళ, బుచ్చయ్య లను నియమించారు.

తమ నియామకానికి సహకరించిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు బి రామచంద్ర రెడ్డి,అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గౌని ప్రమోదీని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సీనియర్ నాయకుడు పాండేశ్వర్ రెడ్డి భార్య ప్రమోదీని నియమితులయ్యారు. వైస్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడి ఎన్నో సేవలు చేసిన వీరికి మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఇవ్వడం పెబ్బేరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 15 మంది కమిటీ సభ్యులు, నలుగురు శాశ్వత సభ్యులతో నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం కొలువుదీరనుంది. నూతన పాలక వర్గం రెండేళ్ల కాల వ్యవధిలో పని చేయనున్నారు. పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణకు ప్రత్యేక బృందాలు

**- పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ, పి.సి.పిఎన్డిటి యాక్ట్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం మండల, డివిజనల్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి (15) రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ కబ్జాలను కట్టడి చేయాలన్నారు. పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయుటకు సంబంధిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రుల లో సర్వే నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కాగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్పత్రులు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, నిత్యం పోలీస్, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేటు నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్స్ పై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లు గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై కళాజాత బృందాలతో ప్రచారం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితుల ను పి.ఎం.పి ఆర్.ఎం.పి వైద్యుల ద్వారా వివరాలు సేకరించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు వెంటనే చర్యలు ప్రారంభించాలని, అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కాకుండా ముందస్తు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, ఈ ఈ ఇరిగేషన్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎస్సీఈ నరేష్, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం అప్పులకు నెలకు 5 వేల కోట్ల మిత్తి

**- 500 లకే గ్యాస్ సిలిండర్ పథకం పత్రాలు అందజేత**

**- రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ**

**- దసరా నుంచి ఇందిరమ్మ ఇండ్లు**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 5 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మీ పథకం లో భాగంగా 500 లకే గ్యాస్ సిలిండర్ పథకం కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర టౌన్, బలుసుపల్లి, మినిగొని పల్లి, గోప్లపూర్, చౌదర్పల్లి గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు అధికారులు, స్థానిక నాయకులతో కలసి ధ్రువీకరణ పత్రాలు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన,గత ప్రభుత్వ విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నామని కోరారు. అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చామని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. అక్కడక్కడ సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు, సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. మహిళల సాధికారత ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను తీసుకువచ్చామని, ఔత్సాహిక మహిళలు వ్యాపారం చేసుకునేందుకు శిల్పారామంలో ఉచితంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. స్కూల్ యూనిఫాంలో కుట్టే బాధ్యత, అమ్మ పాఠశాలలు పనులు సైతం మహిళా సంఘాలకు కేటాయించామని తెలిపారు. అక్టోబర్ 2 వ తారికు నుండి రేషన్ కార్డ్ లు ఇస్తామని పేర్కొన్నారు. దసరా నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, త్వరలో రైతుబంధు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తండాలోని 34 ఇండ్లను సర్వే





మహబూబాబాద్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): శనివారం మహబూబాబాద్ మండలం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న, జంగిల్ గొండ కొత్తూరు సబ్ సెంటర్లో, కేసియా తండాలో బానోతు నరేష్ 32 సంవత్సరాల వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రావటంతో, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి తండాలోని వారి ఇంటిని సందర్శించి ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పరిశీలించి, అలాగే తండాలోని 34 ఇండ్లను సర్వే చేపించి, 162 పాపులేషన్ లో నలుగురు జ్వరంతో ఉండటంతో వారికి మలేరియా మరియు డెంగ్యూ ఆర్డిటి కిట్లతో రక్తపరీక్ష చేయగా నెగిటివ్ రిపోర్టు వచ్చినదని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేసి, గ్రామాల్లో ఫ్యాగింగ్, స్ప్రే చేయమని బ్లీచింగ్ చల్లుటకు గ్రామ కార్యదర్శి కి తెలిపారు. ఎవరికైనా ఏమైనా ఆరోగ్యపరమైన ఇబ్బందులుగా ఉన్నట్లయితే 108 వాహనాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ పద్మ, సిస్టర్లు కవిత, శ్రీలక్ష్మి, ఆశ నీలమ్మ, కారోబార్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రోజున నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహనకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కేసీఆర్, జయశంకర్ లతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి గౌరవార్థం హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుశు రాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు,హసన్‌పర్తి మండల నాయకలు పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్, కుమారస్వామి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్,గండ్రకోట రాకేష్ యాదవ్, వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులతో సమావేశం



ములుగు జిల్లా, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు తేదీ 28.09.2024 నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులుతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్.వి.పి. సూర్య చంద్ర కళ గారు మాట్లాడుతూ తేదీ 28:09:2024 రోజున ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, మరియు ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయిననూ న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు, టి. కన్నయ్య లాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, డి. రామ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ములుగు దివాకరా. టి. ఎస్, ఐ.ఏ. ఎస్, డా,, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ములుగు శబరిష్. పి. ఐ. పి. ఎస్., ఆర్. డి. ఓ. ములుగు. సత్య పాల్ రెడ్డి,ఎస్. డి. పి.ఓ. ఎన్. రవీందర్, మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మదర్ యూనిట్ మరియు పెరటి కోళ్ళ పెంపకముపై లబ్ది దారులకు మరియు సిబ్బందికి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం జిల్లాలో 9 మదర్ యూనిట్లను, ఒకొక్క యూనిట్ విలువ రూ. 2.91 లక్షలు, పెరటి కోళ్ల యూనిట్లు 1125, యూనిట్ విలువ రూ. 15 వేలు ఎంపిక చేసినట్లు తెలిపారు. లబ్ధి పొందిన మహిళా సంఘాలు వంద శాతం ప్రగతి సాధించాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో ములుగు జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలస్వామి, జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య, ఏపిఎంలు, సిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు రైతుల కన్నీటి కష్టాలు తీరేదెలా..?

**- పొలాలను కమ్మేసిన ఇసుక మేటలు**

**- పరిహారం కోసం ఎదురుచూపులు**



మరిపెడ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోటెత్తిన వరదలతో ఆకేరు వాగు పరివాహక ప్రాంత రైతులు నట్టేట మునిగారు. పచ్చని పైరులతో కనిపించే పొలాలు వరద తీవ్రతతో ముంపునకు గురై మట్టిదిబ్బల్లా కనిపిస్తున్నాయి, గ్రామాల్లో వ్యవసాయం మొత్తం దెబ్బతిన్నది. మరో రెండేండ్లయినా కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు, తెచ్చిన అప్పులు కట్టలేక ఎలా బతకాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇదీ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రైతుల ఆవేదన. మండలంలోని ఉల్లెపల్లి, భూక్యతండా, పురుషోత్తమాయ గూడెం, సీతారాం తండా, తండా ధర్మారం, బాల్ని ధర్మారం.. తదితర తండాల్లో పొలాలు వరదలతో ముంపునకు గురై పనికిరాకుండా పోయాయి. ఉల్లెపల్లిలో సెక్టార్ పరిధిలోని 409 మంది రైతులకు చెందిన 246 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. తండా ధర్మారం సెక్టార్ పరిధిలోని 282 మంది రైతులకు చెందిన 209 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. పురుషోత్తమాయగూడెం సెక్టార్ పరిధిలో 251 మంది రైతులకు 244 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. సాగుచేసిన పొలాలు కొట్టుకుపోవడమే కాక, దాచుకున్న ధాన్యం తడిసి ముద్దయి పోయిందని, ఇప్పుడు తామంతా ఎలా బతకాలని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇస్తామన్న సాయం సమయానికి ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పోషణ మాసం కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): పోషణ మాసం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, హెల్త్ సబ్ సెంటర్ల వైద్యులు, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ అధికారులతో పోషణ మాస కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, బాలింతలు గర్భిణీ స్త్రీలలో పౌష్టికార లోపం తలెత్తకుండా ఉండేందుకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో అమలు చేయాలని సరైన పౌష్టికాహారం అందించినప్పుడు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. గ్రామాలలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు గ్రామాల్లో ప్రతి ఇల్లును పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని తెలిపారు. వయసుకు తగ్గ బరువు ఎత్తు కొలతను నిర్వహించి పౌష్టికాహార లోపాలు ఉంటే నాణ్యమైన పౌష్టికాహార అందించాలని తెలిపారు. సరైన బరువు లేకపోవడం, రక్తహీనత, ఇతర వైద్య పరమైన సమస్య ఎదుర్కొంటున్న పిల్లలను, గర్భిణీ స్త్రీలను బాలింతలను, ఆయా మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స అందించాలని అన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులను, గర్భిణీలను, బాలింతల సంబంధించిన నివేదికను అందించాలని తెలిపారు. పాఠశాలలో మధ్యాన్న భోజనం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పాఠశాలలో రక్తహీనత, వైద్య పరమైన సమస్యలున్న విద్యార్థులను గుర్తించి వైద్యులకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు సరైన సమయంలో టీకాలు వేయాలని ఐరన్, పోలిక్ యాసిడ్, పౌష్టికాహారం లోపాల వల్ల తలెత్తే సమస్యల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిపి ఆర్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి మెరుగైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బాధ్యత యుతంగా వ్యవహరించి వాస్తవ నివేదికలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిడిపివోలు, సబ్ సెంటర్ల వైద్యులు, అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలలకు అండగా ఉండాలి

**– బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి**

**– తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శోభా రాణి**



భూపాలపల్లి, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): అనాధ బాలలకు అండగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శోభారాణి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి సూచించారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో ఐసీడీఎస్, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ, పోషన్ అభియాన్ తదితర విభాగాల సిబ్బందితో జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు దామోదర్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతంతో కూడు కొని ఉన్నందున జిల్లాలో బాల్య వివాహాలు, బడి మానేసిన బాలలు, లైంగిక వేధింపులకు గురయ్యే బాలలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున బాలలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మానందరిపై ఉ ందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. జిల్లాలో అనాధ బాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి వారి బంగారు భవిష్యత్ కొరకు సహకరించాల న్నారు. అక్రమ దత్తతలపై ఉక్కు పాదం మోపి కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో బాలల సమస్యలను అంగన్వాడీ టీచర్లు, సూపరువైజర్లు గుర్తించి డీసీపీయూ, చైల్డ్ హెల్ప్ లైన్ సహాయంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశ పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నిషేధానికి, కేసుల నమోదుకు బాల్య వివాహ నిషేధ అధికారులైన తాసిల్దార్, సీడీపీవో, పంచాయతీ సెక్రటరీ తదితరులు సహకరించాలన్నారు. బాలలకు పౌష్టికాహారం అందుతుందా లేదా వారి ఆరోగ్య స్థితిగతులు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు సీడీపీవోలు పర్యవేక్షించాలన్నారు. జిల్లాను బాలల సమస్యలు లేని జిల్లాగా మార్చాలని అందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్ లైన్, డీహెచ్ఈడబ్ల్యూ, సఖి తదితర విభాగాలు అందిస్తున్న సేవలపై గ్రామాల్లో విరివిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పరిష్కారం కానీ సమస్యలను రాష్ట్ర కమిషన్ దృష్టికి తీసుకురావాల న్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి, మహాదేవపూర్ సీడీపీవోలు అవంతి, రాధిక, డీసీపీఓ వెంకటస్వామి, సఖి అడ్మిన్ గాయత్రి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనూష, సీహెచ్ఎల్ కోఆర్డినేటర్ తిరుపతి, పోషన్ అభియాన్ బాధ్యులు యోచన, ఐసీడీఎస్ సూపర్వైజర్లు డీసీపీయూ, సీహెచ్ఎల్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఆధ్వర్యంలో ఆర్టిఐ అవగాహన కరపత్రాలు విడుదల



నర్వ, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా నర్వమండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, నర్వ మండల ప్రధాన కార్యదర్శి కె.అయ్యన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను నర్వ మండల ఎమ్మార్వో మల్లారెడ్డి సార్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎమ్మార్వో సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ, నర్వ మండల కమిటీ సభ్యులు నరేష్, దశరథ్, పరశురాం రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి కాంగ్రెస్ శ్రేణుల నివాళీలు



వరంగల్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం) లో ఆయన సేవలను గుర్తు చేసుకొని వారికి ఘన నివాళులు అర్పించారు. స్వరాష్ట్రం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆయన త్యాగనిరతి తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన పాత్ర మరవలేనిదని అయన సేవలను కొనియాడారు. మాజీ కార్పొరేటర్లు ఏ. నాగరాజు, రావుల సదానందం, నెక్కొండ కిషన్ సీనియర్ నాయకులు దేవన విష్ణు వర్ధన్ రెడ్డి, కొలిపాక సతీష్, షేక్ అమర్, మండల సమ్మయ్య, బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, మొహమ్మద్ జాఫర్, సింగారపు రవి ప్రసాద్,వల్లాపు రమేష్, తడక సుమన్ గౌడ్, బోనగని యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కన్నతల్లిని చంపిన తనయులు

వికారాబాద్: వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్ మల్కపూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు అన్న తమ్ముళ్లు వెంకటయ్య ,శ్రీనివాస్ లు మద్యం మత్తులో (మద్యం కోసం) క్వాటర్ సీసాలకోసం గొడవపడి కొట్టుకుంటుండగా అడ్డు వెళ్లిన తల్లి శంఖరమ్మ ను చిన్నకొడుకు శ్రీనివాస్ తోసివేయబంతో ఒక్కసారిగా ఇంటిముందు ఉన్న సీసీ రోడ్డుపై పడి తలకు గాయంకావడంతో అక్కడిక్కడే మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థాలానికి వెళ్లి శంఖరమ్మ మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. క్వార్టర్ సీసాలకోసం ఇద్దరం గొడవ పడుతుం డగా మద్యలో తన తల్లి శంఖరమ్మను తమే పక్కకు తోసేసినట్లు అనుకొకుండా ఈ ఘటన జరిగినట్లు మద్యం మత్తులో ఉన్నట్లు బాదిత కొడుకులు తెలిపారు.వీరిది చెంచు కులం అత్యంత బీదరికం రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి వీళ్లది.కష్టపడి తెచ్చుకున్న డబ్బుతో ప్రతి రోజు కడుపునింపుకుంటూ జీవనం కొనసాగిస్తారు.మద్యానికి బానిసైన వీరికుటుంబం తన తల్లి మరణానికి కారణమైయ్యారు.తల్లి మరణంపై ఎటువంటి బాదలేకుండా ఇంకాక్వార్టర్ సీసాలకోసం ఆసుపత్రి ముందూ గొడవలు పడుతూనే ఉన్నారు.నివ్వే అమ్మను చంపావంటు ఒకడూ మరోకడేమోనివ్వేచంపావండుఒకరిపైఒకరునిందలం వేసుకుంటున్నారు.

# విద్యార్థులకు స్వచ్ఛతపై డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు

**స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా**



ఆత్మకూర్, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మూలమల్ల గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతపై డ్రాయింగ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.



ఇట్టి పోటీలో మంచి ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, గ్రామ పంచాయతీ సెక్రటరీ జైపాల్ రెడ్డి బహుమతులను అందజేశారు.

ఇట్టి కార్యక్రమంలో ఆశావర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ గండ్లు సత్వరమే పూడ్చాలి

**– సాగునీరు విడుదల చేయాలి**

**– ఎండిపోతున్న పంటలను కాపాడాలి : తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా**



ఖమ్మం: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పాలేరు రిజర్వాయర్ కింది భాగంలోని సాగర్ ఎడమ కాలువకు పడిన భారీ గండ్లకు మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. సాగర్ కాలువకు పడిన గండ్లకు మరమ్మతులు చేపట్టి సాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జిల్లాలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టులో పంటలు ఎండిపోయే ప్రమాదం దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వర్షాలకు దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు రూ. 25వేలు, వాణిజ్య పంటలకు రూ. 25వేలు అదనంగా సాగు భూమి వరదతో కోతకు గురైన, ఇసుక మేటలు వేసిన పొలాలకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సకాలంలో గండ్లకు మరమ్మతులు చేపట్టలేదని అన్నారు.

మంత్రులు బహిరంగంగా ఇరిగేషన్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, దాని వల్ల రైతులకు జరిగిన నష్టం తిరిగి రాదని, ప్రభుత్వం మరమ్మతులకు ఆదేశించినా సకాలంలో పనులు ప్రారంభం చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలోని పంటలకు గోదావరి జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పాలేరు పాత కాల్వ, సాగర్ ఎడమ కాలువ తేడా తెలియకుండా రైతులను మభ్య పెట్టే ప్రకటనలు చేయడం సరికాదన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో జూన్ మాసంలో వరి వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వల్ల ఇప్పటికే 90 రోజులు దాటి పొట్ట దశలో ఉన్న పంటకు భారీ నష్టం జరిగిందని వాపోయారు. ఎకరాకు 25 నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తమ కండ్ల ముందే పంటలు ఎండిపోతుంటే దిక్కుతోచని పరిస్థితుల్లో సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు సకాలంలో మరమ్మతులు చేపట్టి వ్యవసాయ విద్యుత్కు ఆటంకం లేకుండా చేయాలని కోరారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వరదల్లో నష్టపోయిన రైతులకు నేటికీ పరిహారం అందించలేదని అన్నారు.

పెసర పంట తప్ప ఇతర పంటలను పరిహారం జాబితాలో చేర్చలేదని, జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకల సమీపంలో దెబ్బతిన్న పత్తి, వరి పంటలను పరిహారం జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. రోజువారీ పర్యవేక్షణ చేస్తామని, మిగతా సమస్యల పరిష్కారం కోసం రైతులకు అండగా ఉ ంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, రచ్చా నరసింహారావు, తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొల్లేటి ఉపేందర్, కూచిపూడి మధు, అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్రావు, పారుపల్లి శ్రీనాథ్ పాల్గొన్నారు.

# పాఠశాల భవనం నుంచి దూకిన విద్యార్థిని

**– బాలిక నూ పరామర్శించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**



వీర్నపల్లి : కస్తూరిబా గాంధీ పాఠశాల మొదటి అంతస్తు నుంచి 8వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని క్రింద దూకిన సంఘటన శుక్రవారం వీర్నపల్లి చోటు చేసుకుంది.. వీర్నపల్లి మండలం కేజిబివో పాఠశాలలో 8 క్లాస్ చదువుతున్న విద్యార్థి 6 వ తరగతిలో పాఠశాలలో చేరింది. 8 క్లాస్ చదువుతున్న హాస్టల్లో ఉండటం ఇష్టం లేక ఇంటికి పోయింది ఇంటికీ పోయి బాలిక ను తల్లి నచ్చ జెప్పి దసర సెలవులలో ఇంటికి వస్తావు నచ్చజెప్పి ఉంచారు. విద్యార్థికీ హాస్టల్లో ఉండటం ఇష్టం లేక దుకింది%ౌ%విద్యార్థులు గమనించి ఉపాధ్యాయల కు సమాచారం ఇవ్వడం తో వెంటనే ఎల్లారెడ్డి పేటలోని ప్రవేట్ ఆసుపత్రికీ ఆటో లో తరలించి చికిత్స అందిస్తున్నారు%ౌ% ఎస్ వో లింగవ్వ ను వివరణ కోరగా హాస్టల్లో ఉండటం ఇష్టం లేక దుకిందని, వైద్యులు సిటీ స్కానింగ్, అన్ని పరీక్షలు చేసి గాయాలు ఏమి కాలేదని కాళ్ళు చేతులు బాగున్నయ్యాని భయపడన అవసరం లేదు. ఏమీ కాలేదు రేపటి వరకు తీసుక వెళ్లవచ్చనీ డాక్టరు తెలిపారనీ ఎస్ వో లింగవ్వ తెలిపారు%ౌ% విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా విద్యార్థినీ పర్మార్శించి బాలిక ఎందుకు దుకుందో అక్కడ బంధువులను హాస్టల్ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి భవనం పై నుంచి కిందకు దుకేవరకు ఎమూ చేస్తున్నారు. ఇంచార్జి ఎవ్వరు ఎమూ చేస్తున్నారని బాలిక కు ఏదైనా జరుగరానిది జరిగితే బాధ్యులు ఎవ్వరు ? ఎస్ వో లింగవ్వ హాస్టల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. విరి వెంట సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఐ ఎల్లయ్య గౌడ్ ఉన్నారు.

# గురుకులాల పట్ల వివక్ష దారుణం పాత ఫ్యాకల్టీని కొనసాగించాలి

**– పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి**

**– రాష్ట్ర గురుకులాల కార్యదర్శిని బాధ్యతల నుంచి వెంటనే తప్పించాలి : గౌలిదొడ్డి బాలికల కాలేజీ ఎదుట పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**



గండిపేట్: రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పట్ల వివక్ష చూపడం దారుణమని పేరెంట్స్ కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల తొలగించిన ఫ్యాకల్టీని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని గౌలిదొడ్డి బాలికల గురుకుల కాలేజీ ఎదుట పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్న సీనియర్ సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఉన్నపళంగా తొలగించడం దారుణమన్నారు. దీనిపై గతంలో తాము ఆందోళన చేస్తే వారిని తిరిగి తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర గురుకులాల కార్యదర్శి శ్రీ వర్షిణిని వెంటనే బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఐఐటీ, నీట్, ఇతర కోచింగ్లకు సంబంధించి బోధన చేసే పాత సిబ్బందిని వెంటనే విధుల్లో కి తీసుకోవాలని కోరారు. సిబ్బందిని నియమించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల్లో పరిస్థితులు మరీ అధ్వానంగా తయార యిందని విమర్శించారు. శానిటేషన్, మెస్ బిల్లులను సక్రమంగా చెల్లించడం లేదన్నారు. విద్యార్థులకు సరిపడా మెస్ బిల్లులను పెంచాలని డిమాండ్ చేశారు. వివిధ కేటగిరీల్లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. గురుకులాల్లో మౌలిక వసతులు లేవన్నారు. సరిపడ మరుగుదొడ్లు లేక విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఇతర అనేక సమస్యలు ఉన్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించిసరిపడా నిధులు కేటాయించి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. అనంతరం అక్కడి నుంచి మాసబ్ ట్యాంక్లోని గురుకులాల కార్యాలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మారుతి, సత్తయ్య, నాగరాజు, ఉషారాణి, కోటయ్య, సైదులు, ఉషన్న, నాగరాజు, రాజేష్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ప్రారంభమైన ఎమ్మెల్సీ సందడి

కరీంనగర్: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్‌లో గ్రాడ్యేయేట్ ఎమ్మెల్సీ సందడి పెరిగిపోతుంది. ఇంకా షెడ్యూల్ వెలువడక ముందే.. అవకాశం కోసం అశావాహులు ముఖ్యనేతల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. సీనియర్ నాయకుడు , సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరోసారి బరిలోకి దిగేందుకు రెడీగా ఉన్నా.. టికెట్ విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు.. దాంతో జీవన్ రెడ్డి కూడా సైలెంట్ అయి హైకమాండ్ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. దాంతో మిగిలిన నాయకులు టికెట్ రేసులోకి దూసుకొచ్చి హడావుడి మొదలు పెడుతున్నారుకరీంనగర్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహాలం మొదలు అయ్యింది. అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ఇప్పటినుండే వ్యూహాలు రూపొందిస్తుంది. అయితే కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి కి మరోసారి అవకాశం ఇచ్చే విషయంలో కాంగ్రెస్ అధిష్టానం తర్జనభర్జన పడుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అధిష్టానం తీరుపై జీవన్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ని కాంగ్రెస్‌లో చేర్చుకునే విషయంలో గతంలోనే అలక బూనారు.కాంగ్రెస్‌తో నాలుగు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న జీవన్‌రెడ్డి 1983 నుంచి ఇప్పటి వరకు జగిత్యాల నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన డాక్టర్ సంజయ్‌కుమార్ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న ఆయనకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది.ఆ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కేబినెట్ స్థాయి పదవి వస్తుందని అశ పడ్డారు. కాని ఎలాంటి పదవి రాలేదు. కనీసం మరోమారు ఎమ్మెల్సీ టికెట్ వస్తుందన్న గ్యారంటీ కూడా కనపడటం లేదు.. కాంగ్రెస్ ఈ సారి బలమైన అభ్యర్థి కోసం అన్వేషణ మొదలు పెట్టిందంటున్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయి. బీజేపీకి కేంద్రమంత్రి బండి సంజయ్ సహా నలుగురు ఎంపీలు అక్కడ నుంచే ఉన్నారు. బిఅర్ఎస్ అసెంబ్లీ ఎన్నికలలో ఆ స్థానం పరిధిలో గట్టి పోటీ ఇచ్చింది. ఆ పార్టీ నుంచి మాజీ మంత్రి గంగుల కమాలాకర్ కరీంనగర్ ఎమ్మెల్యేగా ఉన్నారు విపక్షాలను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ మరింత పకడ్బందీగా వ్యూహాలు పన్నాల్సి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పార్లమెంటు ఎన్నికల తరువాత జరగనున్న మొదటి ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలు అధికార పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. కాంగ్రెస్ నుంచి మరోసారి పోటీకి జీవన్ రెడ్డి సుముఖంగా ఉన్నా అయన అభ్యర్థిత్వాన్ని కొంతమంది నేతలు వ్యతిరేకిస్తున్నారు.. దాంతో అధిష్టానం ఆచితూచిగా వ్యవహారిస్తుంది. ఇప్పటికే ముఖ్యనేతల నుండి అధిష్టానం సమాచారం సేకరిస్తుంది.. ఒకవేళ జీవన్ రెడ్డి కి టికెట్ ఇవ్వకపోతే అయన పొలిటికల్ కెరీర్ ముగిసినట్లేనా? లేకపోతే పార్టీ పరంగా ఏదైనా ప్రాధాన్యత లభిస్తుందా? అన్నది తేలాల్సి ఉంది.అందుకే ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రజాక్షేత్రంలోనే నిత్యం ఉంటూ.. మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేగా, ఎంపీగా రెండు పర్యాయాలు పోటీ చేసి ఓడిపోయాడు. గతంలో కంటే ఇప్పుడు విభిన్న పరిస్థితులు ఉన్నాయి. నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఇప్పుడు అన్ని పార్టీలకి కీలకంగా మారింది. ఆ నాలుగు జిల్లాల్లో బీజేపీ ఎంపీలు ఉండటంతో వారి దూకుడును జీవన్‌రెడ్డి తట్టుకోగలరా అన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అందులోనూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారంటు న్నారు. కాంగ్రెస్ విపక్షంలో ఉన్నప్పుడే గెలిచానని.. ఇప్పుడు మరోసారి అవకాశం కల్పిస్తే సత్తా చాటుకుంటానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ధీమాతో కనిపిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో అశావాహుల సంఖ్య కూడా గతం కంటే ఎక్కువైంది.జీవన్ రెడ్డి మంచి పదవిలో ఉంటారని ఎన్నికల సమయంలో మంచి భవిష్యత్తు ఉంటుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి ఉన్నారు.ఆ హామీపైనే జీవన్‌రెడ్డి ఆశలు పెట్టుకున్నట్లు కనిపిస్తు న్నారు.మరి ఆయన పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉంటుందో చూడాలి.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి: జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశు వులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదల గు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమా ర్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో... లేక్ వ్యూలా....

హైదరాబాద్: హైడ్రా విచారణ ఎంతవరకు వచ్చింది. జలవనరుల శాఖ వద్ద నిర్మిస్తున్న అపార్టుమెంట్లు లోతుగా విచారణ చేస్తోందా? చెరువులను ఆక్రమించి వాటిని కడుతున్నారా? భారీ క్రేన్ల నిర్వాహకులతో హైడ్రా ఎందుకు సంప్రదింపులు చేస్తోంది? లేక్ వ్యూ భవనాలపై కన్నేసిందా? ఇవే ప్రశ్నలు లేక్ వ్యూ ప్రాంతల ప్రజలను వెంటాడుతోంది.హైదరాబాద్ సిటీలో లేక్ వ్యూ అపార్ట్‌మెంట్లకు మాంచి గిరాకీ ఉండేది.

లేక్ సమీపంలో అపార్ట్‌మెంటు వుంటే చాలని బావించేవారు. ఇదంతా ఒకప్పుటి మాట. ప్రభుత్వాలు మారాయి.. పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. లేక్ వ్యూ అపార్ట్‌మెంట్ అంటే వద్ద బాబోయ్ అంటున్నారు వినియోగదారులు.లేక్‌లను కబ్జాను నిర్మిస్తున్న భారీ భవనాలను కడుతున్న విషయం ఆలస్యంగా వినియోగదారులకు అర్థమైంది. అలాంటి భవనాల వైపు ప్రస్తుతం చూడటం మానేశారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జాలు ఆక్రమించి కడితే వెంటనే వాటిని కూల్చివేయాలని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో వినియోగదారులు ఆలోచనలోపడ్డారు.జలవనరుల శాఖ భవనాల సమీపంలో లేక్ ఉండేదని వాటిని కబ్జా చేసి నిర్మిస్తున్న.. నిర్మించిన భవనాల మాటేంటని ప్రత్యర్థుల నుంచి హైడ్రాకు ప్రశ్నలు వెల్లువెత్తాయి. పరిస్థితి గమనించిన హైడ్రా అధికారులు, వాటిపై లోతుగా విచారణ చేస్తున్నారు. మరోవైపు భారీ క్రేన్ల నిర్వాహకులతో మంతనాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ లెక్కన వాటిపై హైడ్రా కూల్చివేసే ఛాన్స్ ఉందంటూ అప్పుడు వార్తలు గుప్పుమన్నాయి.లేక్ వ్యూ ప్రాజెక్టుల జాబితాలో బడా నిర్మాణ సంస్థలకు చెందిన ప్రాజెక్టులున్నాయి. రెండుమూడు వేల ఫ్లాట్లతో ప్రాజెక్టులున్నాయి. చాలా లేక్ వ్యూ అపార్ట్‌మెంట్లు లేక్ లను కబ్జా చేసి భవనాలు నిర్మించి నట్టు తేలిందట.జలవనరుల శాఖ భవనాల వద్దేకాదు.. రాయదుర్గం లేక్ వద్ద కూడా అదే పరిస్థితి వుందని అంటున్నారు. సిటీలోని లేక్ వ్యూ పరిసర ప్రాంతాల్లో అపార్టుమెంట్లపై దృష్టి సారించింది హైడ్రా. ఈ వారంలో వాటికి సంబంధించి విచారణ పూర్తి అవుతుందని అంటున్నారు.వచ్చేవారం హైడ్రా ఫీల్డ్‌లోకి రావచ్చని అంటున్నారు. ఈ క్రమంలో భారీ క్రేన్ల నిర్వాహకులతో మంతనాలు సాగిస్తుందని తెలుస్తోంది. గతంలో నొయిడా, కేరళలోనూ చెరువులను ఆక్రమించి కబ్జా చేసిన భారీ ఎత్తున భవనాలను కట్టేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో వాటిని అధికారులు కూల్చివేసిన విషయం తెల్సిందే.

# అక్టోబరు 2 నుంచి రేషన్ కార్డుల దరఖాస్తులు



నల్గొండ: రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చర్చించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.చాలా రోజులుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త కార్డుల జారీ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కొద్దిరోజులుగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి అధ్యయనం చేస్తోంది.ఇటీవలనే సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన నిబంధనలు, విధి విధానాలపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటించింది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్‌కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. వైట్ రేషన్ కార్డులకు ఎవరు అర్హులనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి నిబంధనలు ఎలా ఉండాలని రాజకీయ పార్టీలకు లేఖ రాశామన్నారు. కొన్ని పార్టీలు సూచనలు చేశాయన్నారు. ఇలా వచ్చిన సూచనలపై సమావేశంలో చర్చించామన్నారు. తెలంగాణలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం రేషన్ కార్డులపై ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చిందన్నారు. అవి కూడా ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో ఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందన్నారు. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.

# సంక్రాంతికి మరిన్ని రైళ్లు..

హైదరాబాద్: సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాన్ ఏంటి? సంక్రాంతికి రైళ్లకు కోచ్‌లను పెంచుతుందా? లేకుంటే స్పెషల్ రైళ్లను ఏర్పాటు చేస్తుందా? ప్రత్యేకంగా రైళ్లు వేస్తే.. గమ్యస్థానం చేరుకోవడానికి మరింత ఆలస్యమవుతుందా? దీనిపై సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టి సారించింది.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అతి పెద్ద ఫెస్టివల్ సంక్రాంతి. ఎక్కడున్నా ఫెస్టివల్ సమయానికి సొంతూళ్లకు వెళ్తారు. బెంగుళూరు, ముంబై, చెన్నై వంటి నగరాల నుంచి లక్షలాది ఏపీకి వెళ్తుంటారు. ఒక్క తెలంగాణ నుంచి సంక్రాంతికి ఏపీకి దాదాపు 15 లక్షల మంది వెళ్తారన్నది అధికారిక లెక్క.నాలుగు నెలల కిందట రైళ్లకు రిజర్వేషన్లు ఫుల్ అయిపోయాయి. జనవరి 10 నుంచి 13 వరకు ఏ రైలు రిజర్వేషన్ చూసినా రిగ్రెట్ అని కనిపిస్తోంది. ఇక వెయిటింగ్ లిస్టు మాట్లాడాల్సిన పని లేదు. ఆయా రైళ్లకు ప్రత్యేకంగా కోచ్ వేసినా ఇంకా వెయిటింగ్ లిస్టు అలాగే ఉంటుందని అంటున్నారు.మిగతా నగరాల నుంచి ఏపీకి వెళ్లే రైళ్ల రిజర్వేషన్లు వెయిటింగ్ లిస్టు, రిగ్రెట్ అని చూపిస్తోంది. దీనిపై ప్రయాణికులు కాసింత ఆగ్రహంగా ఉన్నారు. కావల్సినంత రైళ్లను ఏర్పాటు చేయలేదని కొందరు మండిపడుతున్నారు. ఐఆర్‌సీటీసీ సైట్ మరింత చెత్తగా ఉందని అంటున్నారుజరుగుతున్న పరిణామాలను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు గమనిస్తున్నారు. సంక్రాంతికి ఇంకా నాలుగు నెలల సమయం ఉందని అంటున్నారు. ఈలోగా వెయిటింగ్ లిస్టు తగ్గవచ్చని అంటున్నారు. ప్రస్తుతమున్న రైళ్లకు అదనంగా కోచ్‌లను యాడ్ చేస్తే సరిపోతుందని అంటున్నారు. కొందరు అధికారులు ప్రత్యేకంగా రైళ్లు వేయాలని, ప్రయాణికులు ముందుగా రిజర్వేషన్లు చేసుకుంటారని అంటున్నారు.వివిధ ప్రాంతాలకు తిరిగే షటిల్ రైళ్ల నుంచి సూపర్‌ఫాస్ట్ వరకు ఏది చూసినా వెయిటింగ్ లిస్టు కనిపిస్తోంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఏపీ మీదుగా ఒడిషా, బెంగాల్ వైపు రైళ్లు వెళుతుంటాయి. పండుగ నెల జనవరిలో ఆయా రైళ్లకు డిమాండ్ ఏర్పడింది. వాటికి కోచ్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తోందట సౌత్ సెంట్రల్ రైల్వే. వీలు కుదరని పక్షంలో ప్రత్యేకంగా 400 రైళ్లు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నట్లు కొందరు అధికారులు చెబుతున్నారు.స్పెషల్ ట్రైన్ అంటే కాస్త ఫెయిర్ కూడా ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల సౌత్ సెంట్రల్ డివిజన్‌కు ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. స్పెషల్ ట్రైన్లు ఏర్పాటు చేస్తే.. సమాయానికి గమ్యస్థానానికి చేరుకోవడం కష్టమని అంటున్నారు.యథావిధిగా తిరిగే రైళ్లు సైతం అరగంట నుంచి గంట ఆలస్యం నడుస్తున్నాయని అంటున్నారు. దీనికితోడు వందే భారత్ రైళ్లు అదే రూట్లో నడుస్తున్నాయని గుర్తు చేస్తున్నారు. దీనివల్ల మరింత డిలే అవుతుందని భావిస్తున్నారట అధికారులు. ప్రత్యేక రైళ్లపై కొద్దిరోజుల్లో అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశముందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

# 15 ఏళ్ల వాహనాలు దాటితే...వాహనాలు ఇక స్క్రాపే..



హైదరాబాద్: తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహానాలను తుక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుం టోంది. ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహానాలు తెలంగాణ 30 లక్షలకు పైగా ఉన్నాయి. అందులో ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నుంచే 15 ఏళు నిండిన 20 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో 17 లక్షల బైకులు, 3.5 లక్షల కార్లతో పాటు లక్ష గూడ్స్ క్యారేజీలు, 20,000 ఆటోలు ఉన్నాయి,2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహానాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయిం చింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనా లు....అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహానాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహానాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహానాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహానాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు.తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహానాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహానాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహానాలను రోడ్లపైకి అనుమతించడంలేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు అనే రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహానాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహానాలు తుక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహానాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహానాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా భావిస్తోంది తెలంగాణ ప్రభుత్వం.స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని అంటోంది రవాణా శాఖ. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు. వాహానాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చా యన్నారు. కాలుష్య కారకమైన వాహానాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహానాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు.ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహానాలకు సంబంధించి ఖీం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్‌ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు, ఫైరింజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహానాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతున్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహానాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహానాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతున్నారు. 15ఏళు దాటిన వాహానాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహానాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయ పడ్డారని నివేదిక ఇచ్చింది.పాత ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహానాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుంటా యని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతాయంటున్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతాయి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహానాలు నడకపకపోవడమే ఉత్తమం అంటున్నారు రోడ్ సేఫ్టీ నిపుణులు.

# డ్రైనేజీ పనుల నిర్మాణంలో వివాదం

భద్రాద్రి కొత్తగూడెం : చంద్రుగొండ మండల కేంద్రంలో జూలూరుపాడు చంద్రుగొండ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ పనుల నిర్మాణంలో వివాదం చోటుచేసుకుంది. డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు ఆర్ అండ్ బి అధికారులు జెసిబిల సహాయంతో పనులు ప్రారంభించారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా తమ స్థలాల్లో డ్రైనేజీ పనులను ఎలా నిర్వహిస్తారని కొందరు డ్రైనేజీ పనులను అడ్డుకున్నారు. మరికొందరు వాదన ఇంకోలా ఉంది గతంలో 33 అడుగుల వెడల్పులో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, ఇక్కడ కొందరు స్థానికులు అందుకు అడ్డుపడ్డారని, దీంతో అధికారులు ఎవరికీ నష్టం వాటిల్లకుండా 28 అడుగుల వెడల్పులు డ్రైనేజీ నిర్మించేందుకు నిర్ణయించుకొని పనులు ప్రారంభించారని, అయినా కూడా ఇప్పుడు మళ్లీ డ్రైనేజీ పనులను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

ఇదంతా ఇలా ఉంటే మరి కొంతమంది వాదన మరోలా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జూలూరుపాడు చంద్రుగొండ మధ్య ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం కోసం సుమారు 3 కోట్ల 20 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, అప్పటి ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరావు సైతం ఈ డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించారని అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో డ్రైనేజీ నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు.

ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సైతం ఇదే డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారని స్థానికులు చెప్తున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులకు రాజకీయ రంగు పులుముకుంది ఈ నిర్మాణ పనులు కాస్త కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా మారింది. కాంగ్రెస్ పార్టీ వారు డ్రైనేజీ నిర్మాణం కోసం పనులను కొనసాగిస్తుంటే, బీఆర్ఎస్ పార్టీ వర్గీయులు మాత్రం ఆ పనులను అడ్డుకుంటున్నారు. ఈ తంతు కాస్తా గత కొంతకాలం నుండి ఇలానే కొనసాగుతుండడంతో అసలు ఈ డ్రైనేజీ పనులు కొనసాగుతాయా సాగవా అన్న సందేహం స్థానికల్లో నెలకొంది. వర్షాకాలం వచ్చినప్పుడు డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరంతా తమ ఇళ్లలోకి చేరి తాము అనేక రకాల ఇబ్బందులు గురవుతున్నామని, కాబట్టి రాజకీయాలకు అతీతంగా డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు..

# కేరళను వణికిస్తున్న వైరస్‌లు

తిరువనంతపురం: కేరళను వైరస్‌లు వణికిస్తున్నాయి. ఇప్పటికే.. మంకీ పాక్స్ కేరళను షేక్ చేస్తుండగా.. నిఫా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. అంతేకాదు.. ఒకే వ్యక్తిలో అటు నిఫా.. ఇటు మంకీపాక్స్ లక్షణాలు బయటపడుతుండడం కేరళను మరింత కుదిపేస్తోంది. మంకీ పాక్స్.. నిఫా వైరస్ వ్యాప్తితో కేరళతోపాటు సరిహద్దు రాష్ట్రాలు అలెర్ట్ అయ్యాయి. తమిళనాడు– కేరళ బోర్డర్‌లో హైఅలెర్ట్ ప్రకటించి తనిఖీలు ముమ్మరం చేయడం కలకలం రేపుతోంది.కరోనా తగ్గిందిలే అనుకునే లోపే.. వరుస వైరస్‌లు ప్రపంచాన్ని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పలు దేశాలను వణికిస్తోన్న నిఫా వైరస్, మంకీపాక్స్ మనదేశంలోనూ హడలెత్తిస్తున్నాయి. ప్రధానంగా.. కేరళను ఆ రెండు వైరస్‌లు కలవరపెడుతున్నాయి. ఇటీవల యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి మంకీపాక్స్ వైరస్ సోకినట్లు కేరళ వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళలోని మలప్పురం జిల్లాకు చెందిన ఆయన మంకీపాక్స్ లక్షణాలతో ఆస్పత్రిలో చేరినట్లు తెలిపింది. మంజేరీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతని శాంపిల్స్‌ను కోజికోడ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపగా.. పాజిటివ్‌గా తేలింది. దాంతో.. దేశంలో రెండో మంకీపాక్స్ కేసు రికార్డ్ అయింది. అలెర్ట్ అయిన కేరళ అధికారులు.. దుబాయ్ నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఎవరెవర్ని కలిశారో వారిని ట్రేస్ చేసే పనిలో పడ్డారు. 16మందిని గుర్తించి ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. ఈనెల 9న తొలి మంకీపాక్స్ కేసు నమోదు అయింది.ఒకవైపు కేరళను మంకీపాక్స్ వణికిస్తుండగా.. ఇప్పుడు నిఫా వైరస్ మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా.. ఒక వ్యక్తికి నిఫా వైరస్ నిర్ధారణ కావడం కలకలం రేపుతోంది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం.. అతనితో కలిసి ఉన్న 268 మందిని ఐసొలేషన్‌లో ఉంచారు కేరళ అధికారులు. వారిలో 81 మంది హెల్త్ కేర్ వర్కర్స్, 177మంది ప్రైమరీ కాంటాక్ట్ ప్రజలు, 90మంది సెకండరీ కాంటాక్ట్ ప్రజలుగా గుర్తించారు. అయితే.. ప్రైమరీ కాంటాక్ట్ లిస్టులోని 134మందిని వైద్యులు హైరిస్క్ కేటగిరిలో ఉంచారు. ఇద్దరికి నిఫా లక్షణాలు ఉన్నట్లు తేలడంతో స్థానిక మంజేరి మెడికల్ కాలేజ్‌కు తరలించారు. వీళ్లిద్దరితోపాటు మొత్తం ఎనిమిది మందికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. మరో 21మందిని పేరింతల్‌మన్నా ఆస్పత్రిలో జాయిన్ చేశారు.ఇదిలావుంటే.. కేరళలోని మలప్పురంలో నిఫా వైరస్‌తోపాటు.. మంకీ పాక్స్ లక్షణాలున్న వ్యక్తులను గుర్తిస్తున్నారు అధికారులు. దానిలో భాగంగా.. తమిళనాడు– కేరళ సరిహద్దు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కేరళ నుంచి కన్యాకుమారి ద్వారా తమిళనాడుకు వస్తున్న వాహనాలపై నిఘా పెంచారు. పూర్తి వైద్య పరీక్షల తర్వాతే కేరళ నుంచి తమిళనాడులోనికి ప్రజల్ని అనుమతిసతున్నారు. 24 గంటలపాటు తనిఖీలు నిర్వహించాలని, వైరస్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తమిళనాడు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దాంతో.. నాగర్‌కోయిల్‌లో ప్రత్యేక మెడికల్ క్యాంప్స్ కూడా ఏర్పాటు చేశారు. అలాగే.. సరిహద్దు జిల్లాల్లో వైద్య సదుపాయాలు మెరుగు పరచాలని సూచించారు.నిఫా వైరస్ జంతువుల నుంచి నేరుగా మనుషులకు సోకుతుందని ఇప్పటికే అధికారికంగా తేలింది. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. గబ్బిలాలు తిన్న పండ్లను తీసుకోవడం ద్వారా నిఫా వైరస్ మనుషుల్లోకి ప్రవేశిస్తుంది. ఇక.. వైరస్‌ల వ్యాప్తితో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. అన్ని దేశాలను అలెర్ట్ చేసింది. మరోసారి లాక్‌డౌన్ లాంటి పరిస్థితులు రాకుండా చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మొత్తంగా.. ఇటు మంకీపాక్స్.. అటు నిఫా వైరస్ వ్యాప్తితో కేరళ గజగజలాడుతోంది. వరుస కేసుల నమోదుతో భయపడిపోతోంది. అందులోనూ.. ఒకే వ్యక్తిలో రెండు రకాల వైరస్‌ల లక్షణాలు బయటపడుతుండడం మరింత భయాందోళనకు గురి చేస్తోంది.

# కవిత దూరం పెట్టారా.. ఉంచారా..?



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎక్కడ? తీహార్ జైలు నుంచి విడుదలై మూడు వారాలు గడుస్తోందా? పార్టీకి ఆమె దూరంగా ఉన్నారా? ఉంచారా? ఎందుకు యాక్టివ్ కాలేకపోతున్నారు? ఇవే ప్రశ్నలు గులాబీ కార్యకర్తలను వెంటాడుతోంది.హోదాలో ఉన్నప్పుడు చిన్న తప్పు చేసినా సమాజం పెద్దగా చూస్తుంది. పదే పదే ఆ తప్పును గుర్తు చేస్తూ వేలెత్తి చూపుతుంది. అదే పెద్ద తప్పు చేస్తే.. వేలెత్తి చూపడంతోపాటు అవమానభారమూ ఉంటుంది. బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ కుమార్తె కవిత కూడా ఆ విధంగా బాధపడుతున్నారట. గులాబీ బాస్ కేసీఆర్.. తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు కూడా.కవిత ఓసారి ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. శాసన కర్తల హోదాలో ఉన్నప్పటికీ లిక్కర్ కేసులో అరెస్ట్ కావడంతో బయటకు రాలేకపోతున్నారు. ముఖం చూపించలేక పోతున్నారు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఆమె ధైర్యంగా ఉన్నట్టు పైకి కనిపించారు. దేశం కోసం పోరాడి వచ్చినట్టుగా ఘన స్వాగతం పలికారు నేతలు, కార్యకర్తలు.నాది తెలంగాణ.. కేసీఆర్ బిడ్డను అంటూ చెప్పుకొచ్చారు. ఎవ్వరినీ వదిలి పెట్టనని వార్నింగ్ కూడా ఇచ్చారామె. ఆ తర్వాత ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారు. పది రోజుల తర్వాత రాజకీయాల్లో యాక్టివ్ అవుతారని, రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని బీఆర్ఎస్ అనుకూల మీడియాలో వార్తలు వచ్చాయి. కవిత బయటకు వచ్చి మూడు వారాలు అవుతోంది.కవిత ఫామ్ హౌస్‌కు వెళ్లిన నుంచి ఆమె వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత ఆచూకీ కనిపించలేదు. ఇప్పటివరకు ఆమె మీడియాతో మాట్లాడిన సందర్భం రాలేదు. దానికి కొన్ని కారణాలున్నాయని వార్తలు గుప్పుమన్నాయి. కవిత విడుదలైన తర్వాత సరైన స్పందన లేదన్నది హార్డ్‌కోర్ అభిమానుల మాట.ఏమైనా మంచి పని చేసి జైలుకు వెళ్లిందా? లిక్కర్ కేసులో వెళ్లిందంటూ వ్యతిరేకతే ఎక్కువ కనిపించిందట. ఆ అవమాన భారంతో ఫామ్ హౌస్ నుండి బయటకు రాలేకపోతున్నారనే వార్తలు పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నాయి.కేసీఆర్ మాత్రం కవితను పార్టీ అధ్యక్షురాలుగా చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. ఆ విషయాన్ని కాసేపు పక్కనబెడితే, అదే జరిగితే కారులో అంతర్గత కుమ్ములాట మొదలవుతుందని అంటున్నారు.కేసీఆర్ తర్వాత నెక్ట్స్ ఎవరనే దానిపై అంతర్గతంగా ఆ పార్టీలో చర్చ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ వైపు కేటీఆర్, మరోవైపు హరీష్‌రావు.. ఇంకో వైపు కవిత పోటీ పడుతున్నట్లు గతంలోనే వార్తలు హంగామా చేశాయి.ప్రస్తుత పరిస్థితుల్లో మహిళకు అధ్యక్షురాలి పదవి ఇస్తే.. అధికార పార్టీని నిలదీయవచ్చని అంటున్నారు. పార్టీకి పూర్వవైభవం వస్తుందని అంటున్నారు. ప్రజల నాడి, యాస అన్నీ కవితకు తెలుసని అంటున్నారు. ఒకవిధంగా ప్రజలను ఆకట్టుకోవడానికి సరైన అస్త్రంగా చెబుతున్నారు కొందరు నేతలు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆమె ఈ పదవిని చేపడతారా? లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# మొన్న పేజర్లు.. నిన్న వాకీటాకీలు..

## స్పాట్ ఫిక్స్ చేసిన ఇజ్రాయెల్!

న్యూఢిల్లీ: ఇజ్రాయెల్‌కు చిక్కకుండా.. హమాస్, హిజ్‌బొల్లా మిలిటెంట్లు..కీలక సమాచారం పంచుకునేందుకు పేజర్లు, వాకీటాకీలు వినియోగిస్తున్నారు. సెల్‌ఫోన్లను ఇజ్రాయిల్ ట్రాక్ చేస్తుండడంతో మిలిటెంట్లు పేజర్లతో సమాచారం మార్చుకుంటున్నారు. కీలక అంశాలు పంచుకుంటున్నారు. దాడులు విషయం ఎవరిని, ఎప్పుడు, ఎక్కడ టార్గెట్ చేయాలనే విషయాలను నిర్ధారించుకుంటున్నాయి. యుద్ధ వ్యూహాలను కూడా పరస్పరం పంచుకుంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఇజ్రాయెల్ ఇంటిలిజెన్స్.. ఎలక్ట్రానిక్ యుద్ధానికి తెరలేపింది. హమాస్, హిస్‌బుల్లాకు సరఫరా చేస్తున్న పేజర్లు, వాకీటాకీలను గుర్తించిన ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్.. మార్గమధ్యంలో వాటిలో పేలుడు పదార్థాలను ఫిల్‌చేసి పంపుతోంది. అత్యాధునిక సాంకేతిక సహాయంతో అవి ఏకకాలంలో పేలేలా చేసినట్లు హిజ్‌బొల్లా భావిస్తోంది. రెండు రోజుల క్రితం లెబనాన్‌లో ఏకకాలంలో వేలాది పేజర్లు పేలిపోయాయి. ఈ ఘటనలో 9 మంది మరణించారు. 3 వేల మంది వరకు గాయపడ్డారు. ఈ ఘటన మరువక ముందే.. తాజాగా వాకీటాకీ పేలాయి. లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఈ పేలుళ్లు జరిగాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు పేలాయని, ఈ ఘటనల్లో 100 మందికిపైగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది.వాకీటాకీలు పేలిన ఘటనలో 14 మంది మరణించగా, 450 మంది గాయపడ్డారని లెబనాన్ ప్రకటించింది. ఇది ఇజ్రాయెల్ పనిగానే భావిస్తున్నామని వెల్లడించింది. సోలార్ ప్లేట్లను కూడా పేలుళ్లకు ఉపయోగించుకున్నట్లు తెలిపింది. మరోవైపు తీర ప్రాంతంలోని సిడోన్‌లో కారుతోపాటు, ఓ షాపులో పేలుళ్లు జరిగాయి. బీరుట్‌లోని పలు సౌర పరికరాలూ పేలిపోయాయి. హిజ్‌బొల్లా గ్రూపులు వినియోగించే రేడియోలు కూడా పేలాయి.హిజ్‌బొల్లా వినియోగించే పేజర్లు తైవాన్‌లో తయారవగా, లెబనాన్‌లో పేలిన వాకీటాకీలు జపాన్‌లో తయారయ్యాయి. వాటిపై ఐకామ్ అని ఉంది. ఐకామ్ అనేది రేడియో కమ్యూనికేషన్స్, టెలిఫోన్ల కంపెనీ, అయితే లెబనాన్‌లో వాకీటాకీల ఉత్పత్తిని ఎప్పుడో నిలిపివేశామని ఐకామ్ గ్రూపు తెలిపింది. చేతిలో ఇమిడే రేడియో కమ్యూనికేషన్ పరికరాలను హిజ్‌బొల్లా 5 నెలల క్రితం కొనుగోలు చేసింది.ఇదిలాఉంటే.. హిజ్‌బొల్లా హెచ్చరికల నేపథ్యంలో యుద్ధం తప్పదని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఈ క్రమంలో సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించింది. ఈ సమయంలో సైన్యానికి మరింత ధైర్యం, అంకితభావం అవసరమని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్‌గాలెంట్ తెలిపారు. ఇదిలా ఉంటే పేజర్ల పేలుడు శాంతి ప్రయత్నాలకు విఘాతమే అని అమెరికా ప్రకటించింది. మరోవైపు గాజాతోపాటు, ఆక్రమిత వెస్ట్ బ్యాంకును ఇజ్రాయెల్ ఖాళీ చేయాలని పాలస్తీనా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ఆమోదించింది. 193 సభ్య దేశాల్లో 124 అనుకూలంగా, 14 దేశాలు వ్యతిరేకంగా ఓటేశాయి. భారత్‌తోపాటు 43 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

# జమిలీ ఎన్నికలు జరిగితే.. రేవంత్ కు ఆరేళ్ల పాలన

హైదరాబాద్: జమిలి ఎన్నికలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలసి వచ్చేలా కనిపిస్తున్నాయి. ఆయన అధినాయకత్వం సహకరిస్తే ఆరేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనాసాగేలా అవకాశాలున్నాయి. అయితే జమిలి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నది మాత్రం ఇంకా తేలకపోయినా.. ఇప్పుడిప్పుడే జరిగే అవకాశం లేదన్నది న్యాయనిపుణుల అంచనా. జమిలి ఎన్నికలు జరపాలంటే అనేక ప్రక్రియలను జరపాల్సి ఉంటుంది. జనగణన దేశ వ్యాప్తంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అసెంబ్లీతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన చేయాల్సి ఉంటుంది. దేశ వ్యాప్తంగా పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య కూడా పెరగనుంది.. దీంతో పాటు పార్లమెంటు ఉభయ సభల్లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులను ఆమోదించాల్సి ఉంటుంది. ఇది కొంత కష్టంతో కూడుకున్న పనే. ఎందుకంటే ఇండియా కూటమి ఇప్పుడు బలంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలను పదిహేను పార్టీలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో అనేక బ్రేకులు జమిలి ఎన్నికలకు అడ్డం కానున్నాయి. అధికారానికి కాల పరిమితి ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఊరుకోవు. అవి న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశాలున్నాయి. అనేక రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు 2029 నాటికి అన్ని సానుకూలిస్తే తప్ప జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. 1951 నుంచి 1967 వరకూ దేశమంతా ఒకే సారి ఎన్నికలు జరిగేవి. తర్వాత ప్రభుత్వాలు కూలిపోవడంతో పాటు రాజీనామాలను చేయడం వంటి కారణాలు కూడా వేర్వేరు సమయాల్లో రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. మధ్యంతర ఎన్నికలు భవిష?యత్ లో రావన్న గ్యారంటీ లేదు. మనది ప్రజాస్వామ్య దేశం. కేజ్రీవాల్ ఇప్పటికే ముందస్తు ఎన్నికలకు సిద్ధమయ్యారు. భవిష్యత్ లో ఇలాంటివి జరగవన్న గ్యారంటీ లేదు. దీనికి తోడు ఆరు రాజ్యాంగ సవరణలు చేయాలి. దేశంలో సగం రాష్ట్రాలు జమిలి ఎన్నికల ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే సమయం చాలా పట్టే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. 2029 ఎన్నికలకు జమిలి ఎన్నికలు జరిగే అవకాశముంది. 2029 ఎన్నికలు జరిగితే మాత్రం తెలంగాణలో రేవంత్ రెడ్డి రొట్టె విరిగి నేతిలో పడినట్లే. మరో ఏడాది పదవీ కాలం కలిసి వస్తుంది. జమిలి ఎన్నికలు జరపాలంటే మరో ఏడాది పాటు ప్రభుత్వ పాలనను పొడిగించాల్సి ఉంటుంది.

అదే జరిగితే రేవంత్ రెడ్డి మరో ఏడాది పాటు అదనంగా ముఖ్యమంత్రిగా వ్యవహరించనున్నారు. నిజానికి తెలంగాణలో 2028లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే జమిలి ఎన్నికలను 2029 లో జరపాలని నిర్ణయిస్తే మాత్రం తెలంగాణకు కూడా మరో ఏడాది పాటు పాలన గడువును పెంపొందించాల్సి ఉంటుంది. మొత్తం మీద జమిలి ఎన్నికలు జరిగితే ఎవరి మాట ఎలా ఉన్నా, ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి అదనంగా మరో ఏడాది ముఖ్యమంత్రిగా కొనసాగే వీలుందంటూ సోషల్ మీడియాలో పోస్టులు దర్శనమిస్తున్నాయి.

# సీపీఎస్ కోసం ఉద్యోగుల ఒత్తిడి

హైదరాబాద్: కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ విధానం.. ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిందనే వాదనలు ఉన్నాయి. సుదీర్ఘ కాలం పాటు పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన తరువాత.. వారికి రావాల్సిన భృతి అందటం ప్రశ్నార్ధకంగా మారింది. 2004 సెప్టెంబర్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన సీపీఎస్ విధానాన్ని ఉపాధ్యాయ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి.. అమలు బాధ్యతను ఇచ్చికంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలివేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. జీవో ఎంఎస్ నెంబర్ 653, 654, 655 ద్వారా అమలు చేశారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తరువాత.. కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని తమ నిర్ణయాన్ని అడిగింది. అప్పుడు కేసీఆర్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 28 ద్వారా సీపీఎస్ అమలుకు ఓకే చెప్పారు.ఉద్యోగి మూల వేతనం నుంచి 10 శాతాన్ని తీసుకొని.. మ్యాచింగ్ గ్రాంటుగా ప్రభుత్వం మరో 14 శాతం కలిపి.. ఈ మొత్తాన్ని షేర్ మార్కెట్లో పెడుతుంది. ఉద్యోగి పదవి విరమణ పొందిన తరువాత అప్పటి వరకు షేర్ మార్కెట్లో తన ప్రాన్ నెంబర్ పై ఉన్న మొత్తం నుంచి 60 శాతం నగదుగా చేతికి అందించే వీలు ఉంటుంది. ఈ 60 శాతం పైన 30 శాతం పన్ను విధిస్తారు. మిగిలిన 40 శాతం నగదును షేర్ మార్కెట్లోనే కొనసాగిస్తారు. దానిపై వచ్చే లాభాలను, నష్టాలను ఉద్యోగే అనుభవిస్తూ ఉండాలి. ఈ విధానం ద్వారా ఇప్పటి వరకు పదవి విరమణ పొందిన ఏ ఉద్యోగి కూడా 5 వేల రూపాయలకు మించి పెన్షన్ పొందిన దాఖలాలు లేవు. ఉద్యోగి పొందే పెన్షన్ పూర్తిగా షేర్ మార్కెట్ పైనే ఆధారపడి ఉంటుంది. అందుకే ఈ విధానాన్ని బలంగా వ్యతిరేకిస్తున్నారు. యూనిఫాడ్ పెన్షన్ స్కీంకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందింది. ఇది 2025 ఏప్రిల్ ఒకటి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు కాబోతుంది ఈ విధానంలో ఉద్యోగికి అందించే కనీస పెన్షన్ రూ.10 వేలకు అర్హత సాధించాలంటే.. కనీస సర్వీసు 10 సంవత్సరాలు ఉండాలి. పూర్తి పెన్షన్ పొందాలంటే 25 సంవత్సరాల సర్వీసు పూర్తవ్వాలి.

అప్పుడు ఉద్యోగికి చివరి మూల వేతనలో సగం పెన్షన్‌గా వర్తిస్తుంది. కానీ.. పీఆర్సీ అమలు వంటివి ఉండవు. కాబట్టి భవిష్యత్‌లో పెన్షన్ పెరుగుదల ఉండదు.యూపీఎస్ విధానంలో కూడా ఉద్యోగి సొమ్మును షేర్ మార్కెట్లో పెట్టడం వల్ల భద్రత ఉండదు. యూపీఎస్ విధానం అమలు అయితే.. సీపీఎస్, ప్రాన్ అకౌంటెంట్‌లో ఇప్పటికే జమ అయిన డబ్బు ఉద్యోగికి తిరిగి ఇవ్వరు. ఇలా ఏ విధంగా చూసినా సీపీఎస్, యూపీఎస్ విధానాల వల్ల ఉద్యోగికి నష్టమే. లాభం లేదు. అందుకే ఉద్యోగికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్ ఉంది. అప్పుడే ఉద్యోగుల జీవితానికి సామాజిక, ఆర్థిక భద్రత కలుగుతుందని ఉద్యోగులు చెబుతున్నారు. 2024 సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పింది. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీతో.. ఉపాధ్యాయ, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు.

# అన్ని దానాలోకెళ్ల నేత్రదానం గొప్పదనం

- సినీ నటుడు, బుల్లితెర నటుడు సాగర్
- నేత్రదాతకు ఘనంగా నివాళులు



కమాన్ పూర్ : అన్ని దానాల్లోకెళ్ల నేత్రదానం మహా గొప్పదానమని మొగలిరేకులు సీరియల్ ఫేం ఆర్కే నాయుడు, సినీ హీరో ములుకుంట్ల సాగర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లక్ష్మీపురంకు చెందిన తాటికొండ రాజయ్య అనే వృద్ధుడు ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం లక్ష్మీపురంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేత్రదాత ఆత్మీయ బంధువు సినీనటుడు సాగర్ హాజరై, నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను, సదాశయ ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధులు బూర్ల శ్రీనివాస్, సురేశ్, బోళ్ల చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదాత పెద్దకుమారుడు శంకర్ తన మరణానంతరం నేత్ర, అవయవాదానంతోపాటు దేహదానం చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొడుకులు, కోడండ్లు శంకర్–విజయలక్ష్మి, లక్ష్మయ్య–అరుణ, వెంకటేశ్వర్లు–శారద, శ్రీనివాస్–లావణ్య, నరసయ్య–ఉమా, రవీందర్–లత, రాజేంద్రప్రసాద్–సంధ్య, కూతురు అల్లుడు కొలిపాక శ్రీలేఖ–రాజేందర్ తోపాటు సదాశయ ఫౌండేషన్ సభ్యులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల రైతులు జాగ్రత్తగా ఉండాలన్న అధికారులు

**– సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు , ఎమ్మార్వో రేముడాల ధ్రువ కుమార్**

సూర్యాపేట జిల్లా ,సెప్టెంబర్ 21: మునగాల మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామ రెవెన్యూ శివారు, పోలేని గూడెం పరిధి వద్ద ఎస్కేప్ కాలువలో గత రెండు రోజుల క్రితం బరాకత్ గూడెం గ్రామానికి చెందిన రైతు తన పంట పొలం వద్ద మోటార్ ఆన్ చేసేందుకు వెళ్లగా అటువైపు కాలువ లో ముసలి కనిపించడంతో భయంతో ఈ సమాచారం గ్రామస్తులకు చేరవేశాడు. దానితో గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలాన్ని పరిశీలించారు .ముసలి సంచరించి ఉన్న కాలువ సమీపంలోని చుట్టూ ఉన్న పంట పొలాల రైతులు కాల్వలోకి దిగేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు .ఈ సందర్భంగా చిలుకూరి ఎమ్మార్వో రేముడాల ధ్రువ కుమార్ మాట్లాడుతూ, ఇట్టి సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందజేశామని వారు తెలిపారు. ఈరోజు శుక్రవారం సంఘటన స్థలాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలించి చుట్టుపక్కరైతులను విషయం అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతమంతా పరిశీలించగా ముసలి కనిపించకపోవడంతో వారు రైతులను ఎలాంటి ఆందోళన పడవద్దు అని జాగ్రత్త పాటించాలని ముసలి కనిపించిన, కదలికలు కనిపించిన వెంటనే తమకు సమాచారం అందించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు ఎఫ్ బి ఓ శ్రీనివాస్, ఎఫ్ ఎస్ ఓ ఎం ఏ ఖదీర్ ,ఎఫ్ ఆర్ ఓ పి జ్యోతి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్య మా రైతుల గోడు వినండి.....

**మా రోడ్డుకు నిధులు కేటాయించండి. ....**

**ఈ దారి గుండా నడవలేకపోతున్నాం. ....**

**ఎరువులు నెత్తి పైన పెట్టుకొని పోవాల్సి వస్తోంది.**



కమాన్ పూర్ : మంత్రివర్య మా రోడ్డును చూడండి...వర్షాకాలంలో నడవలేకపోతున్నాం... రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాస్త దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ రోడ్డు పూర్తిగా బురద మయంగా మారుతుందని నడవలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ మండలం శివారులోని రహమతుల్లా మోరి నుండి చౌట వాగు ద్వారా స్వర్ణ కుంట కు వెళ్లాలంటే రోడ్డు లేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ రోడ్డుకు తాత్కాలిక రోడ్డు వేసి చౌటవాగుపై రోడ్డాం వేశారు. భారీ వరదల వల్ల రోడ్డు కాస్త తెగి పోయింది. అలాగే మట్టి రోడ్డు తాత్కాలికంగా వేశారు భారీ వర్షాలతో పూర్తిగా బురదమయంగా మారి వెళ్లలేని దుస్థితి నెలకొంది.. రైతులు నెత్తిపైనే క్వింటాలు వరకు ఎరువులు మోసపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ దారి గుండా సుమారు 500 ఎకరాల పంట పొలాలు ఉన్నాయి. రాజాపూర్ మరియు లంక కేసారం కల్వచర్ల గ్రామాల రైతులకు ఈ రోడ్డు. పూర్తయితే సౌకర్యంగా మారుతుందని రైతులు మంత్రి శ్రీధర్ బాబును కోరుచున్నారు. వెంటనే ఈ రోడ్డుకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించి రైతులను ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబును రాజాపూర్ లొంక కేసారం కల్వచర్ల శివారు రైతులు కోరుతున్నారు.. పొలాలకు వెళ్లాలంటే మూడు కిలోమీ టర్లు తిరిగి రావాల్సి వస్తోంది. మాడిశెట్టి రవి. ... రైతు కిష్టం పల్లెతమ పంట పొలాలకు వెళ్లాలంటే సుమారు అర కిలోమీటర్ దూరంలో ఉన్న పొలం కు కల్వచర్ల లొంతకేసారం నుండి తిరిగి రావడంతో ఆలస్యం జరుగుతోందని అలాగే వర్షాకాలంలో బురదమయంగా మారి వెళ్లలేని పరిస్థితి నెలకొంది అని మాడిశెట్టి రవి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి వర్ర్యా ఆదుకోండి మాకు దారి చూపండి..కార్పాకుల రాజయ్య రైతు రాజాపూర్.మాకు రహమతుల్లా మోరి నుండి వయా చౌట వాగు ద్వారా  పూర్తిస్థాయిన రోడ్డు వేసి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు గారు మొర ఆలకించండి రోడ్డు వేసి రైతులను ఆదుకోండి అని కార్పగల రాజయ్య కోరారు.

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ : ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోక పోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రవి, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

# పిల్లలు... పిట్టాల్లా చనిపోతున్నారు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. సరైన వైద్యం అందక చిన్న పిల్లలు చనిపోతున్నారని తాము చెబుతుంటే.. వారిని సరైన మెడికల్ ట్రీట్మెంట్ అందించకుండా తిరిగి తమపైనే ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు ఆస్పత్రులకు తాము మద్దతు పలికామా అని ప్రశ్నిచారు. అనవసరంగా బీఆర్ఎస్ పార్టీపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒకవేళ నిజంగానే ప్రైవేటు వైద్య రంగానికి తాము మద్దతు పలికి ఉంటే.. హైదరాబాద్ చుట్టూ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వరంగల్ ఆస్పత్రి ఎలా నిర్మిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. "వైద్యం అందటం లేదు... పసి పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నారు మహాప్రభో అంటే బురద జల్లుతున్నారు అని మాట్లాడతారా? మీరు ఆరోపించినట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటుకు కొమ్ముకాయాలనుకుంటే... హైదరాబాద్ నగరం చుట్టూ నిర్మాణం అవుతున్న పెద్దాసుపత్రులు, వరంగల్ లో నడుస్తున్న అతి పెద్ద ఆసుపత్రి, బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో క్లినిక్ లు ఏర్పాటు చేసే వాళ్లమా?కేసీఆర్ కిట్లు, తల్లి - బిడ్డను ఇంటి దగ్గర దిగబెట్టేలా వాహనాలు, సాదారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవటం, రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న చోట 33 మెడికల్ కాలేజీల ఏర్పాట్లు జరిగేవా?మాపై ఎదురుదాడి తర్వాత, ముందుగా మీ పాలనలో ఉన్న లోపాలు సరిదిద్దుకోండి. పోయిన ప్రాణాలు తిరిగి రావు... ఆ తల్లుల కడుపుకోత తీర్చలేము. ప్రజలు కూడా మన బిడ్డలే అని మానవత్వంతో ఆలోచిస్తే మీ ఆలోచించే ధోరణితో పాటు మీ పాలన తీరు కూడా మారుతుంది. ఇప్పటికైనా మరణాలపై రివ్యూ చేశారా...? నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా... లేదా? మొన్నటి బదిలీల్లో సీనియర్ డాక్టర్లను బదిలీపై పంపారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందా... లేదా? ఇది చెప్పండి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేపించండి

## వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట :జమ్మికుంట లో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్, కు రెండో విడుత దళిత బంధు నిధులు విడుదల చేయాలనీ దళిత బందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు. వినతి పత్రం ఇచ్చారు జమ్మికుంట లో వోడితల ప్రణవ్ ను కలిసిన దళిత బంధు కాంగ్రెస్ పార్టీ సాధన కమిటీ మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు వినతిపత్రం ఇచ్చారు.తొందరగా నిధులు విడుదల చేయాలని వారు కోరారు.ఈ సందర్బంగా వోడితల ప్రణవ్ మాట్లాడుతూ

మీ సమస్య ను ముఖ్యమంతి రేవంత్ రెడ్డి,కి జిల్లా మంత్రులు దృష్టికీ తీసుకొని వెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని వారికీ హామీ ఇచ్చారు.వోడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ్ అట్రాసిటీ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు



సంపత్, సుంకరి రమేష్, గూడెపు సారంగ పాణి,పుల్లూరి స్వప్న-సాధనందం బోయిని రాజకుమార్ అకినపల్లి సుజాత- భద్రయ్య రాచపల్లి సధయ్య, చిలుముల వసంత, రామస్వామి,సాలిగంటి సతీష్, బోయిని అంకుస్, నాగిల్ల ఓంకార్, కొండ్రు బిక్షపతి,బండారి శంకర్, బత్తుల లక్ష్మణ్,తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు..

# నిలచిపోయిన ఈ సేవలు

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో పది రోజులుగా సేవలు స్తంభించిపోయాయి. దీంతో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాల్సిన వారికి సకాలంలో సర్టిఫికెట్లు లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర డాటా సెంటర్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు చెప్తున్నారు. డిజిటల్ తెలంగాణలో భాగంగా వివిధ రకాల ప్రభుత్వ సేవలను మీసేవ, ఈసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్నది. 38 ప్రభుత్వ శాఖలకు చెందిన 200 వరకు సేవలు 2,856 మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఇందులో రెవెన్యూశాఖ నుంచి విద్యార్థులు, ఉద్యోగార్థులు పొందాల్సిన కులం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్ తదితర సర్టిఫికెట్లు అతి ప్రధానమైనవి.ప్రస్తుతం పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. డిగ్రీ పూర్తిచేసినవారు వివిధ ప్రవేశ పరీక్షలకు హాజరు కావాలన్నా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఇవి ఎంతో అవసరం. ఆర్‌ఆర్‌బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నుంచి వెలువడే పలు నోటిఫికేషన్లు, వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల అప్రెంటిషిప్ గడువు కూడా ఈ మధ్యనే ముగిసింది. కులం, ఆదా యం తదితర సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకుంటే వారికి ఫీజుల్లో రాయితీ లభించడమే కాకుండా రిజర్వేషన్ వర్తిస్తుంది. పది రోజులుగా మీసేవ కేంద్రాల్లో సేవలు నిలిచిపోవడంతో వీటికి దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది అభ్యర్థులు నష్టపోతున్నారు.టీజీఐసెట్-2024 తుది విడుత కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను టీజీఐసెట్ అడ్మిషన్ల కన్వీనర్ ఇప్పటికే విడుదల చేశారు. సెప్టెంబర్ 20, 21 తేదీల్లో రిజిస్ట్రేషన్‌తోపాటు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగనుంది. ఇక సెప్టెంబర్ 21, 22 తేదీల్లో వెబ్ ఆప్షన్లను ఎంచుకోవాలి. సెప్టెంబర్ 22వ తేదీన ఆప్షన్లను ఫ్రీజింగ్ చేసుకోవాలి. సెప్టెంబర్ 25వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. సెప్టెంబర్ 25, 27 తేదీల్లో ఫీజును చెల్లించి సెప్టెంబర్ 28 తేదీ లోపు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇదంతా పూర్తైతే సెప్టెంబర్ 27న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి మార్గదర్శకాలు విడుదలవుతాయి. ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో మిగిలిన 4,448 సీట్లను తుది విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయనున్నారు.

# పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఏం తేల్చింది? కమిషన్ విచారణ ఎంతవరకు వచ్చింది? ఇంకా విచారణ ఎన్నిరోజులు పట్టే అవకాశముంది? ప్రస్తుతం బహిరంగ విచారణ జరుగుతుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ మొదలుపెట్టింది. తొలిరోజు శుక్రవారం ఏడుగురు సీఈ స్థాయి ఇంజనీర్లు, రీసెర్చ్ ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు.మోడల్ స్టడీస్ కండక్ట్ చేశారా లేదా అని రీసెర్చ్ ఇంజనీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్య, ఆ తర్వాత మోడల్స్ చేపట్టినట్టు తెలిపారు. మోడల్ స్టడీస్ పూర్తి కాకముందు నిర్మాణం మొదలైనట్టు అంగీకరించారు. ప్రాజెక్టు డ్యామేజ్ వెనుక నీళ్లను స్టోరేజ్ చేయడమే కారణమని ప్రస్తావించారు.ముఖ్యంగా వరదలు వచ్చినప్పుడు గేట్లను ఎత్తకుండా ఫీల్డ్ అధికారులునిర్లక్ష్యం వహించడమే దీనికి కారణంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మోడల్ స్టడీస్ తర్వాత పలు రకాల మార్పులు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు గుర్తు చేశారట. నీటిని స్టోరేజ్ చేయాలని ఎవరు ఆదేశాలు ఇచ్చారని గుచ్చిగుచ్చి ప్రశ్నించింది కమిషన్. నిబంధనల ప్రకారమే పని చేశామని ఇంజనీర్లు అన్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2023 వరకు మోడల్ స్టడీస్ చేసినట్టు రీసెర్చ్ ఇంజనీర్లు తెలిపారట. కమిషన్ అడిగిన కొన్ని ప్రశ్నలకు అధికారులు తడబడినట్లు అంతర్గత సమాచారం. దానికి సంబంధించి కొన్ని డీటేల్స్ ముందు పెట్టినట్టు తెలుస్తోంది. కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ ఒకొక్కరిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. గత నెలలో 15 మందిని విచారించింది కమిషన్, అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిపై కమిషన్ విచారణ జరుపుతోంది.

# దసరా నాటికి కేబినెట్ విస్తరణ...

హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు ముమ్మరం చేసింది. పీసీసీ చీఫ్‌ను నియమించిన ఢిల్లీ నాయకత్వం ఇప్పుడు మంత్రి పదవుల ఆశావహుల లిస్టు బయటకి తీసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు పార్టీలో తమ వెల్‌విషర్స్‌తో అధిష్టానం దృష్టిని ఆకర్షించేలా తమ ప్రయత్నాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా సామాజిక సమీకరణాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్.. ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు అవకాశమివ్వాలని భావిస్తోందని చెబుతున్నారు. దీంతో నేతలంతా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరికి కచ్చితంగా ఛాన్స్ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఈ జిల్లా నుంచి సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రేమ్‌సాగర్‌రావుకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు మద్దతుగా నిలుస్తున్నారు. భట్టి పాదయాత్ర విజయవంతం అయ్యేలా ప్రేమ్‌సాగర్‌రావు అండగా నిలిచారు. అదే సమయంలో పార్టీ కష్టకాలంలో ఉండగా, ఉమ్మడి జిల్లా బాధ్యతలను తీసుకోవడం ప్రేమ్‌సాగర్‌రావుకి కలిసొస్తుందంటున్నారు. ఇక గడ్డం వివేక్‌కు పార్టీలో చేరిన సమయంలో మంత్రి పదవిపై అధిష్టానం హామీ ఇచ్చిందని ప్రచారం జరుగుతోంది. ఐతే ఆయన సామాజిక సమీకరణాలు కలిసొస్తాయా? లేదా? అనేది చూడాల్సివుంది.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కూడా క్యాబినెట్ బెర్త్ కోరుకుంటున్నారు. సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి ఆఖరి చాన్స్ అంటూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డిపై సీఎం రేవంత్ కూడా సానుకూలంగా ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ఇక మదన్ మోహన్ రావుకి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు మదన్‌మోహన్. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉండగా, అదనంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ తమ పేర్లు పరిశీలించాలని అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు.ఇక రాష్ట్రంలో ప్రధాన సామాజికవర్గమైన ముదిరాజ్‌ల నుంచి ఒకరికి మంత్రి పదవి ఇస్తామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

దీంతో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన నీలం మధు ముదిరాజ్ పోటీ పడుతున్నారు. నీలం మధు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి పాజిటివ్‌గా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక మరో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా మంత్రి వర్గంలో ఛాన్స్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆది శ్రీనివాస్ మున్నూరు కాపు సామాజికవర్గం కావడం.. తెలంగాణలో బలమైన బీసీ సామాజికవర్గం కావడంతో.. మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు.ఇక మెదక్ ఎమ్మెల్యే.. అతి చిన్న వయస్సు ఉన్న మైనంపల్లి రోహిత్ రావు పేరుపైనా చర్చ జరుగుతోంది. మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, బీజేపీ నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు వంటి ఉద్దండులను ఎదుర్కోవాలంటే అదే సామాజికవర్గానికి చెందిన రోహిత్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బడా నేతలను తట్టుకోవాలంటే రోహిత్‌ను మంత్రి చేయాలనే టాక్ నడుస్తోంది.

# భయపెడుతున్న పులులు

నిజామాబాద్: మూడు పులుల సంచారం అటు తెలంగాణ ప్రజలతో పాటు ఇటు మహారాష్ట్ర వాసులను వణికిస్తోంది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో పులులు సంచరిస్తున్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని పెన్ గంగానది పరిసర ప్రాంతాల్లో మూడు పులులు కనిపించాయి. తెలంగాణ సరిహద్దుకు కూతవేటు దూరంలో ఉన్న మహారాష్ట్ర సరిహద్దులోని రాంనగర్- సావర్గాం మార్గంలో మూడు పులులు ఓ ద్విచక్ర వాహనదారుడికి కనిపించాయి. పులుల సంచార చిత్రాలను తన సెల్ ఫోన్ లో ఫొటోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడంతో మొత్తం సోషల్ మీడియాలో అవి వైరల్ గా మారాయి.మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం పెన్ గంగానది సరిహద్దులో తెలంగాణలోని ఆయా గ్రామాలకు అతి సమీపంలో ఉండటంతో తరచూ పులులు కనిపించడం... చలికాలంలో.. వేసవిలో పెన్ గంగానది దాటి భీంపూర్ మండల వైపు సంచరించడం సర్వసాధారణంగా మారింది. గత రెండేళ్లుగా పులులు వస్తూ.. పోతూనే ఉన్నాయి. రెండేళ్ల కిందట నాలుగు పులులు.. ఓ తల్లి, దాని మూడు పిల్లలు భీంపూర్ మండలంలోని తాంసి(కే) గొల్లఘాట్, పిప్పల్ కోటి శివారులో సంచరించి ఆవాసం ఏర్పర్చుకున్నాయి. అప్పుడు పదుల సంఖ్యలో పశువులపై దాడులు చేసి హతమార్చాయి. మూడు నెలల తరువాత అవీ మళ్లీ యధావిధిగా తిప్పేశ్వర్ అభయారణ్యానికి వెళ్లిపోయాయి. గత ఏడాది సైతం రెండు పులులు అలాగే సంచరించి పలు పశువులను హతమార్చాయి. మళ్లీ యధావిధిగా అవి తిప్పేశ్వర్ అభయారణ్యానికి వెళ్ళిపోయాయి. భీంపూర్ మండలంలోని తాంసి (కే) గొల్లఘాట్ తర్వాత తెలంగాణ సరిహద్దులోని గ్రామాలకు పెన్ గంగానదిని ఆనుకునే తిప్పేశ్వర్ అభయారణ్యం ఉండడంతో పులుల రాక సర్వసాధారణమే అవుతోంది. వాటికి ఇక్కడ ఏపుగా ఎత్తైన మహావీర మొక్కల మధ్య మంచి ఆవాసం ఉంటుంది. చలికాలంలో ఆడ,మగ పులులు కలయిక కోసం వెతుక్కుంటూ సైతం ఈ ప్రాంతానికి వస్తుంటాయి. రెండేళ్ల క్రితం ఓ తల్లి మూడు పిల్లలు మొత్తం నాలుగు పులులు భీంపూర్ మండల శివారులోకి వచ్చి ఈ ప్రాంతంలో ఏపుగా ఎత్తుగా ఉన్న మహావీర మొక్కల మధ్య ఆవాసం ఏర్పరచుకొని, పులి పిల్లలకు తల్లి పులి వేటాడడం నేర్పించి తిరిగి అవి యధావిధిగా తిప్పేశ్వర్ అభయారణ్యానికి వెళ్లిపోయాయి. ఈ ప్రాంతము అంతా బఫర్ జోన్ ఏరియాలో ఉంది. ఇక్కడ దట్టమైన అటవీ అంతగా ఏమీ లేదు, కానీ.. పెన్ గంగానది సరిహద్దులో ఉండడం వల్ల వాటికి ఏపుగా పెరిగే మహావీర మొక్కలు ఈ బఫర్ జోన్ లో ఉండడం వల్ల ఇక్కడికి వాటి రాక తరచు కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతానికి వాట్సాప్ లో వైరల్ అవుతున్న ఈ పులుల ఫోటోలను చూసి సరిహద్దు గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు మాత్రం ఇంకా తెలంగాణ ప్రాంతంలోకి పులులు సంచరించలేదని, అవి పెన్ గంగానది అవతలి వైపే ఉన్నాయని, ఎంతకైనా సరే సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సైతం సూచిస్తున్నారు.

# జగ్గారెడ్డి...ఎంత ఘాటు ప్రేమయో...

మెదక్: జగ్గారెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో ఆయనో సంచలనం. నిత్యం ప్రెస్‌మీట్లు పెట్టి ఏదో ఒక సంచలన వ్యాఖ్యలు చేస్తూ చర్చలోకి వస్తుంటారు. అదే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలకు కూడా ఆయన కేరాఫ్ అని కూడా తెలుసు. అలాగే.. ప్రతిపక్షాలకు గట్టి కౌంటర్ ఇవ్వడంలో.. వారికి వార్నింగ్ ఇవ్వడంలోనూ ఏమాత్రం తగ్గరు. అలాంటి జగ్గారెడ్డి మరోసారి వార్తల్లోకెక్కారు. కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.వాస్తవానికి రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. అంతకుముందు రేవంత్ రెడ్డితో ఆయనకు పెద్దగా సఖ్యత ఉండేది కాదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి.. ఆయనకు పీసీసీ చీఫ్ పదవి అప్పజెప్పినప్పటి నుంచే ఆయనను విమర్శిస్తూనే ఉండేవారు. అయితే కొన్ని సందర్భాల్లో అది బహిరంగంగానే తేటతెల్లమైంది. కొత్తగా వచ్చిన వారికి పీసీసీ పదవి ఇవ్వడంపైనా ఆయన అప్పట్లో విమర్శలు చేశారు. ఒకానొక సందర్భంలో రేవంత్ రెడ్డి కూడా ఆయనతో సమావేశమై మద్దతు కోరిన సందర్భాలు ఉన్నాయి.అయితే.. ఇప్పుడు సీన్ అంతా రివర్స్ అయింది. ఏకంగా రేవంత్ రెడ్డికి మద్దతుగా వ్యాఖ్యలు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో గత నాలుగు రోజులుగా అరికెపూడి గాంధీ, కౌశిక్ వివాదం నడుస్తోంది. ఈ వివాదం ఇప్పటికే రాజకీయంగా ప్రకంపనలు రేపింది. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన కేటీఆర్ నిన్న హైదరాబాద్ చేరుకున్నారు. ఆయన వచ్చి రాగానే కౌశిక్ రెడ్డిని పరామర్శించి అక్కడే మీడియాతో మాట్లాడారు.కౌశిక్ రెడ్డిపై దాడి వెనుకాల సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆయన కనుసన్నల్లోనే ఈ దాడి జరిగిందన్నారు. ఇదంతా సీఎం కుట్ర అంటూ మాట్లాడారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు రాలేదనే అక్కసుతోనే హైదరాబాద్ బ్రాండ్ ఈమేజీని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే.. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. కేటీఆర్‌కు ఆయన స్టైల్‌లో మాస్ వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి జోలికొస్తే నాలుక కోస్తామంటూ హెచ్చరించారు. గాంధీ కౌశిక్ రెడ్డిల వివాదం బీఆర్ఎస్ పార్టీకి చెందినదని.. ఈ విషయంతో రేవంత్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా.. రేవంత్ ను విమర్శిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని అన్నారు. అధికారం కోల్పోయి కేటీఆర్ ఫ్రస్టేషన్‌లో ఏదేదో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పదేళ్లు అధికారంలో కొనసాగి.. ఇప్పుడు మరోసారి ప్రాంతీయతను రెచ్చగొడుతున్నారని అన్నారు. అయితే.. జగ్గారెడ్డి వ్యాఖ్యలపై పలు ట్రోల్స్ నడుస్తున్నాయి. రేవంత్ రెడ్డి సీఎం కాకముందు ఒకలా వ్యవహరించి.. సీఎం కాగానే తీపి అయ్యాడా అనే కోణంలో విమర్శలు వినిపిస్తున్నాయి.

# జానీ మాస్టర్ రిమాండ్

హైదరాబాద్: ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆయనకు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలతో జానీ మాస్టర్‌ను శుక్రవారం తెల్లవారుజామున గోవా నుంచి హైదరాబాద్ తీసుకొచ్చి రహస్య ప్రదేశంలో విచారించారు. పలు కీలక అంశాలపై ఆరా తీశారు. హైదర్‌గూడలోని ఓ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో ఆయన్ను హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. జానీ మాస్టర్‌పై పోక్సో యాక్ట్ నమోదు చేయడంతో ఆయన తరఫు న్యాయవాది రంగారెడ్డి జిల్లా కోర్టులో బెయిల్ అప్లై చేయనున్నారు.మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి 2017లో ఓ డాన్స్ షోలో పాల్గొనగా.. ఆ షోకి జడ్జిగా జానీ మాస్టర్ ఉన్నారు. ఆమె ప్రతిభ చూసిన అనంతరం తన వద్ద డ్యాన్స్ అసిస్టెంట్‌గా అవకాశం ఇప్పిస్తానని జానీ హామీ ఇచ్చారు. అలా 2019 నుంచి ఆ యువతి ఆయన దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తోంది. ఈ క్రమంలో తనను లైంగిక వేధింపులకు గురి చేశాడని జానీ మాస్టర్‌పై యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను మైనర్‌గా ఉన్న సమయంలోనే హోటల్‌లో తనపై అత్యాచారం చేశారని యువతి రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి అనంతరం నార్సింగి పీఎస్‌కు కేసు బదిలీ చేశారు. తాను మైనర్‌గా ఉన్న సమయంలోనే హోటల్‌లో తనపై జానీ అత్యాచారం చేశారని పోలీసులు ఫిర్యాదులో పేర్కొనగా.. పోక్సో యాక్ట్ సైతం జత చేశారు. ఆరోపణలు వచ్చిన అనంతరం జానీ మాస్టర్ పరారీలో ఉండగా.. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందం గోవాలో ఆయన్ను అరెస్ట్ చేసింది. మరోవైపు, ఈ వ్యవహారం టాలీవుడ్ పరిశ్రమను కుదిపేస్తోంది. బాధితురాలికి పలువురు అండగా నిలిచారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**